జమీన్‌రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 59 సంచిక [illegible]
17-6-1988
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

కలవరం సృష్టిస్తున్న 'కాపునాడు'

ఉత్తరభారత ఎన్నికల ప్రచారంలో తనకు లభించిన ప్రాధాన్యతను చూసి ఎంతో మురిసిపోతూ హైదరాబాదుకు తిరిగివచ్చిన ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు ఇటు మల్లెల బాబ్జీ, అటు వంగవీటి మోహనరంగా [illegible]. అలహాబాద్, ఉద్ధంపూర్ తదితర నియోజక వర్గాలలో తనకు ప్రతిపక్షనాయకులు

హైదరాబాదు లేఖ

ఎక్కడలేని ప్రాధాన్యత ఇవ్వడంతో ఎన్టీ రామారావు తనలోతాను ఊహాగానాలు నిర్మించుకుంటూ రాజధానికి తిరిగివచ్చారు. తన వేషం, తన భాష, తన రూపం, తన వాక్చమత్కృతి, తన నవరస నటనా వైదుష్యం ప్రదర్శించి రాబోవు లోకసభ సాధారణ ఎన్నికలలో తాను జాతీయ నాయకుడిగా ఎదిగిపోవచ్చునని ఆయన కలలు కంటున్నారు. ప్రతిపక్షాలు సహకరిస్తే కలిసి సమైక్యఫ్రంట్, కాదు ప్రతికూలిస్తే స్వతంత్రంగా భారతదేశం పెట్టాలన్న స్థిరనిశ్చయం ఆయనలో కన్పించింది.

ఉపఎన్నికల ఫలితాలు ప్రతిపక్షాలకు అనుకూలమైనా, ప్రతికూలమైనా తన నిర్ణయంలో మాత్రం మార్పు వుండదని ఆయన అలహాబాద్‌లో వుండగానే రోజూ వచ్చిన మంత్రులవద్దనే సేవకగణానికి స్పష్టంగా చెప్పారట.

ఇన్ని ఆశలు, ఇన్ని పథకాలు, ఇన్ని ఊహలు, ఇన్ని పన్నాగాలతో విమానం దిగిన ముఖ్యమంత్రికి మల్లెల బాబ్జీ ఉదంతం యమపాశంలాగా మెడకు చుట్టుకున్నది. ఇదంతా కాంగ్రెస్ నాయకుల కుట్ర అని ఎంతగా త్రోసివేసినప్పటికీ పత్రికలు, రేడియోలలో ఈ సంఘటనకు లభించిన విశేష ప్రచారం, తనపట్ల ప్రజలలో అనుమానాలకు దారితీస్తుందని ఆయన భయపడుతున్నారు. అసలు విచారణ మధ్యలో ఈ లేఖలు వెల్లడికావడంపట్ల ఆయన ఆగ్రహంతో మండిపడుతున్నారు. ఈ ఉదంతంపై దర్యాప్తు జరుపుతున్న జస్టిస్ శ్రీరాములు తనంత తానుగా రాజీనామా చేసి వెళ్ళిపోయే పరిస్థితి కల్పించేందుకు ఇంకొక ప్రక్క చంద్రబాబు నాయుడు గద్దెపైకి తెస్తున్నట్లు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రిని మల్లెల బాబ్జీ కంటె వెయ్యిరెట్లు అధికంగా కంపింపచేస్తున్నది 'కాపునాడు'లే! ఒక సాధారణనేరస్తుడుగా, హత్యానేరంలో ముద్దాయిగా అరెస్టయిన విజయవాడ శాసనసభ్యుడు శ్రీ వంగవీటి మోహనరంగారావుకు గుంటూరులో వేలాది ప్రజలు బ్రహ్మరథం పట్టడాన్ని ఆయన నమ్మలేకపోతున్నారు. మోహనరంగాను కాపుకుల రక్షకుడిగా చిత్రించి, ఆయనను ముఖ్యమంత్రి ఆపదలో పెడుతున్నారని ప్రచారంచేసి, కోస్తాజిల్లాలలో కాపుకులస్తులందరినీ సంఘటితం చేయడానికి ఒక పథకం ప్రకారం జరుగుతున్న ప్రయత్నాలను చూసి ఎన్టీ రామారావేకాదు, మొత్తం తెలుగుదేశం పార్టీయే హడలుతో వణికిపోతున్నది.

ఎన్టీ రామారావుకు మొదటినుంచి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు రాజకీయంగా కోటలవంటివి. ఆ రెండు జిల్లాలలోనే ఆయనకు దాదాపు 50 మంది శాసనసభ్యులున్నారు. అంటే మొత్తంలో ¼ వంతు. కాపు కులస్తులు సంఖ్యలో, రాజకీయ ప్రాధాన్యతలో ప్రముఖపాత్ర వహించే జిల్లాలుకూడా అవే! ముద్రగడ పద్మనాభాన్ని అవమానించి, ఇంటికి సాగనంపడం; మోహనరంగాపై కేసులు బనాయించడం వంటి సంఘటనలు ఆ కులస్తులలో అనుమాన బీజాలను ప్రవేశపెట్టాయి. విజయవాడ మహానాడులో ముఖ్యమంత్రి తనవారిని తప్ప వేరెవ్వరినీ వేదిక ఎక్కనివ్వక పోవడంతో దానిని 'కమ్మనాడు'గా చిత్రించి మరింత రెచ్చగొడుతున్నారు. కులవైరాన్ని ప్రోది చేస్తున్నారు.

ఈ కులపోరు రాష్ట్రంలో రాజకీయ వాతావరణాన్ని కలుషితంచేసే ప్రమాదమున్నదని ఒకవంక అన్నివర్గాల ప్రజలు ఆవేదన చెందుతుంటే, ఇంకొకప్రక్క తెలుగుదేశం నాయకులు తమ కాళ్ళక్రింద గోతులేర్పడుతున్నాయని హడలి పోతున్నారు. ఇంతకాలం అంటరానివాడుగా, దూరంగా పెట్టివుంచిన హరిరామజోగయ్యను హఠాత్తుగా దగ్గరకుపిల్చి, ప్రక్కన

—తరువాయి 12 వ పేజీలో

మల్లెల బాబ్జీ లేఖల వెల్లడి, మోహనరంగాకు బ్రహ్మరథం, కాపునాడుల విజయం తెలుగుదేశం నాయకులకు హడలు పుట్టిస్తున్నాయి!

అంత మోసం చేసికూడా ఎంత బుకాయిస్తున్నాడో!

తెలుగుదేశం ప్రభుత్వ ప్రథమ వార్షికోత్సవం: 1984 జనవరి; ఆ పనుతో ర్యాలం చూసి తరించడానికి హైదరాబాద్‌లో లాల్‌బహదూర్ స్టేడియం జనార్ధనపై పోటువుంది: అనుమతిలేకుండా లోపలికి రావడానికి వీలులేని పోలీస్ బందోబస్తు; ముఖ్యమంత్రి రామారావుగారు ఆవేశంగా, ఆవరంగా ప్రసంగిస్తుండి తీర్థ విద్యార్థులతో పోలుగా వి.ఐ.పి. వరుసలోని తన సీట్లోకి వచ్చి ఆసీనులైనారు; ఇంతలో ఒక ఆగంతకుడు 'ఇందిరాగాంధీ జిందాబాద్' అంటూ పెద్దగా నినాదం చేస్తూ రామారావు మీద పడ్డాడు. అంతే 'హత్య చేయడానికే'; ఆ హంతకుని 'పేనాకత్తి' పోట్లకు పాపం ముఖ్యమంత్రిగారి చేతి వేళ్లు గాయపడింది; స్టేడియం అంతా కలకలం, గందరగోళం; వెనుక కుర్చీలో వుండిన ఒక తెలుగుసోదరి అన్నను కాపాడింది; పోలీసులు ఆ హంతకునిమీదపడి అతన్నిపట్టుకొని జైల్లోవేశారు; మరురోజు పత్రికలలో పతాకశీర్షిక-ముఖ్యమంత్రిమీద హత్యాప్రయత్నం-అని!

ఆగను 'ఇందిరాగాంధీ జిందాబాద్' అన్నాడు గాబట్టి కాంగ్రెస్‌వాళ్లు ముఖ్యమంత్రి రామారావును చదమట్టడించడానికి ఒక కిరాయి హంతకునిద్వారా ప్రయత్నించారని పత్రికలనిండా తెలుగుదేశం నాయకుల ప్రకటనలు.

సిటీకోర్టులో ఆ హంతకునిమీద పోలీస్ హత్యానేరం మోపింది; విచారణ జరుగుతున్నది; ఆ రోజు ముఖ్యమంత్రిగారి సాక్ష్యం; రామారావుగారు కోర్టుకువచ్చాడు. అయిన్ని యావత్తానికి ఒకటే నినాదం; పాలకుడు ఎట్లీ ఇందిరాబాద్ అంటూ అరుస్తూ అన్నమీద పడ్డారు; 'అన్న'గారి హృదయం కరిగిపోయింది; ఆ క్షణంలో రామారావుగారితో కడదా

> **ముఖ్యమంత్రి పీఠాన్ని కదిలించగల్గిన మల్లెల బాబ్జీ జాబులు కాంగ్రెస్ కుట్ర అని త్రోసివేస్తున్నారు! ఎంత ధైర్యం? ఎంత ఘోరం?**

మయుత్తైన ఏ ఏసుక్రీస్తో, గాంధీమహాత్ముడో, గౌతమబుద్ధుడో ఆవేశించారు; పాపం పసివాడు, అమాయకుడు; ఆ యువకుడ్ని క్షమించి విడుదల చేయవలసిందిగా ఆయన న్యాయమూర్తిని అభ్యర్థించారు... అతను ఎట్లనో విడుదలయ్యాడు.

1987 నవంబరు 30 తేది విజయవాడ దుర్గాలాడ్జిలో రెండుజాబులు వదలి ఆత్మహత్య చేసుకున్న మల్లెల బాబ్జీయే ఆ హంతకుడు. బ్రతికి సాధించలేనిది చచ్చి సాధించాడుబాడు. అట్లా రామారావు హత్యాప్రయత్నంలో ఒక పావుగా ఉపయోగపడి, జీవితం మీద విరక్తితో ప్రాణత్యాగం చేసుకుంటూ వ్రాసిపెట్టిపోయిన ఆ ఉత్తరం రాజకీయ వర్గాలలో తీవ్ర సంచలనాన్ని కల్గించింది. పావుకోళ్ళ వగలవేషంతో ఉపఎన్నికలలో వర్తిల్లుతున్న అర్థ్యఘ్నల ప్రచారం. పేదలతో చెక్కబొమ్మలు గోచలకు అంటించుకుంటూ, ప్రయత్నిస్తూ శిష్యగణంతో ఉత్తరదేశ తీర్థయాత్రలోవున్న ముఖ్యమంత్రి రామారావు పీఠాన్ని కదిలించగల తీవ్రమైన ఆరోపణలతో కూడినది బాబ్జీజాబు. కాని ఇటువంటి నాటకాలను, మోసాలను బుకాయింపులతో త్రోసివేయడానికి అలవాటుపడిన రామారావు, దీన్ని కాంగ్రెస్ కుట్రక్రింద త్రోసివేయజూస్తున్నారు. రాష్ట్రంలోవున్న ఆయన భజనబృందం కూడా సరిగ్గా అదేపని చేసింది. గండిపేట తెలుగువిజయంలో శిక్షణపొందినవారేగదా వీరంతా!

బాబ్జీ మరణవాఙ్మూలంగా పేర్కొనదగిన ఆజాబులో జరిగిననాటకాన్నంతాపూసగ్రుచ్చినట్లు వ్రాశాడు. ప్రథమ వార్షికోత్సవంరోజు రామారావు హత్యాప్రహసనం పథకాన్ని ముఖ్యమంత్రి ఇంట్లో చంద్రబాబునాయుడు తన చెవిలో వూదాడట; మహదంక్షలరూపాయల ప్రతిఫలం ఇస్తానన్నారట; వాళ్ళుచెప్పినట్లే చేశాడట;

—తరువాత 8 వ పేజీలో

పినాకిని తీరం

కులతత్వం-
వెంకయ్యనాయుడు వ్యాసం

కులతత్వ విజృంభణనుగూర్చి, దాని దుష్పరిణామాలనుగూర్చి శ్రీ వెంకయ్యనాయుడు మొన్న 11 వతేది 'ఈనాడు'లో వ్రాసిన వ్యాసం చాలా మందికి ఆశ్చర్యం కల్గించివుంటుంది. వెంకయ్యనాయుడుగారేమిటి, కులతత్వం మీద వ్రాయడమేమిటి? అని అనుకొని వుంటాడు. కాని అతను ఏరాజకీయపార్టీకైనా చెందనీ, అతని సిద్ధాంతం ఏదైనా కానీ, రాజకీయ సిద్ధాంతంమీద, ప్రజాస్వామ్యవ్యవస్థమీద పరిపూర్ణమైన విశ్వాసంగల - బాధ్యతగల ఏరాజకీయవాదికైనా ఏదో ఒకరోజు, ఏదో క్షణంలో కులమతతత్వాల భయానకదృశ్యం కండ్లముందు దృశ్యమానమై ఆత్మపరిశీలనను, ఆత్మప్రబోధాన్ని కల్గించితీరుతుంది. వెంకయ్యనాయుడుగారికికూడా అటువంటి క్షణంలో కలిగిన భావోద్రేకానికి చిత్తశుద్ధితోకూడిన అక్షరరూపమే ఈ వ్యాసం అని నేను అభిప్రాయపడుతున్నాను. వెంకయ్యనాయుడు ఇప్పటివరకు ఈ విషయమై ఎక్కడా మాట్లాడలేదు; ఎటువంటి ప్రకటనా చేయలేదు. అటువంటి నాయకుడు ఇప్పుడు అసమస్యమీద ఒక వ్యాసమే వ్రాశాడంటే విషమిస్తున్న పరిస్థితులు ఆయన్ను పురికొల్పివుండాలి.

వెంకయ్యనాయుడుగారు ఆ వ్యాసంలో వెలిబుచ్చిన ప్రతి అభిప్రాయము అక్షరసత్యమే. చదువురాని మొద్దుగాళ్లలో కంటే మేధావులని పిలుచుకునేవారిలో కులతత్వం ఎక్కువంటాడు. విశ్వవిద్యాలయాలు ఈనాడు విజ్ఞానకేంద్రాలుకాదని, కులతత్వబోధనా కేంద్రాలుగా తయారయ్యాయని అంటాడు. ఈ కులతత్వధోరణి పెరగడానికి రాజకీయవాదులేకారణమంటూ ''స్వార్థపరులైన రాజకీయనాయకులకు 'కుర్చీ' పిచ్చితప్పితే కులపిచ్చి వుండదు. కుర్చీకోసం కులాన్ని తాత్కాలికంగా వాడుకుంటారు'' అని వెంకయ్యనాయుడు నిష్ఠురనిజాన్ని కుండబ్రద్దలుకొట్టినట్లు వెలిబుస్తున్నాడు.

విశంఖల ప్రభ రీతి పరవసత్వాన్ని సంకోచంలేకుండా చెప్తున్నందుకు వెంకయ్యనాయుడుగారిని అభినందించితీరాలి. ''ఇది ఆంధ్రదేశపు జబ్బుకాదు. దేశవ్యాప్తంగా వీస్తున్న గాలిలో ఇదొక తెలుగుగాలి. 1978 నుంచి 83 వరకు నాకు తెలిసి కులప్రస్తావన ఎప్పుడూరాలేదు. కాని ఇటీవల ఈ ధోరణి పెరుగుతున్నది'' అంటున్నారు నాయుడుగారు. తన ఈ వ్యాఖ్యకు వెంకయ్యనాయుడుగారు వివరణ ఇవ్వలేదనుకోండి; ఆయన ఈ మాటలలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాత కులతత్వధోరణి పెరిగిందనే ధ్వని వుందని మనం భావించడంలో పొరపాటు లేదనుకుంటాను. ఆయన వుద్దేశ్యం అదేనేమోననుకున్నా తప్పుకాదేమో? వెంకయ్యనాయుడుగారి భావం అదేననుకోడానికి ఆయన వ్యాసంలోని ఈ మాటలు బలాన్ని చేకూర్చుతాయి. ''ఆ మధ్య హైదరాబాదులో జరిగిన ఒక 'కుల సంఘ' సమావేశానికి మాన్యులు ముఖ్యమంత్రి శ్రీ రామారావుగారు అతిథిగావెళ్ళి కొన్ని గొప్పసత్యాలు చెప్పారు. శ్రీ బాబు రాజేంద్రప్రసాద్, శ్రీ జయప్రకాష్ నారాయణ్, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీ అమితాబ్‌బచ్చన్... తదితర గొప్పవారంతా మీ కులస్థులేనన్నారు. రామారావు శ్రీ జయప్రకాష్, శ్రీ రాజేంద్రప్రసాద్ శ్రీ శాస్త్రిలను కులాలకు పరిమితంచెయ్యడం కన్నా అపచారం ఇంకొకటుంటుందా?...'' అని నిర్వేదాన్ని ప్రకటిస్తున్నారు నాయుడుగారు. ముఖ్యమంత్రిగారు హాజరైంది కాయస్థుల సభకు; చీఫ్ సెక్రెటరీ శ్రావణ్‌కుమార్ ఆ కులస్థుడు. ఆయనను వుబ్బించడానికి రామారావు నీవు ఆ నాయకులంతటి గొప్పవాడివి అని పొగిడివుంటాడు. వెంకయ్యనాయుడుగారి పై వ్యాఖ్యలు పరోక్షంగా, మెత్తగా ముఖ్యమంత్రిని మర్దించివదలడమే కాని వేరుకాదేమోననిపిస్తుంది.

''ఇంతకూ ఈ కులతత్వ విస్తరణను నిరోధించలేమా? సిద్ధాంతపరమైన రాజ

—తరువాత 10 వ పేజీలో

జమీన్ రైతు

ఎందుకీ పంచాయతీలు?

రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ దుస్థితిని చిదుపతి ప్రాంతీయ సదస్సు అద్దం పట్టింది. కాంగ్రెస్ మండలాధ్యక్షులే కాదు, తెలుగుదేశం పంచాయతీ ఛేంబర్ అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డికూడా పంచాయతీలపట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న అలసత్వాన్ని ఎండగిపారేశారు.

కేంద్రం రాష్ట్రాలను చిన్నచూపు చూస్తున్నదని, కేంద్రీకృత మైన పాలనాపద్ధతిని రూపుమాపడానికి ఫెడరల్ రాజ్యాంగాన్ని సృష్టించాలని ఆలజడి, ఆందోళన చేస్తున్న మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు తన పరిధిలోని పంచాయతీలు, మునిసిపాలిటీల విషయంలో కేంద్రం కంటె వెయ్యిరెట్లు అధి' నియంతగా ప్రవర్తిస్తున్నారు. కేంద్రం, రాష్ట్రాలకు అధికారాలేవీ లేకుండా చేస్తున్నదని పొలికేకలు పెడుతున్న ఆయన, స్థానిక సంస్థలను నామమాత్రపు సంస్థలుగా మార్చిపారేస్తున్నారు.

గ్రామస్థాయిలో, గ్రామావసరాల విషయంలో స్వయం పరిపాలనను సాగించడానికి అనువుగా రూపొందించిన పంచాయతీరాజ్ వ్యవస్థను, మాండలిక విధానంద్వారా ప్రజలను మరింత చేరువ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటిస్తే, మంచిదేననుకున్నాం! కాని ఆచరణలో మండలాల విధానం పంచాయతీరాజ్ వ్యవస్థ మౌలిక సూత్రాలనే భగ్నం చేసింది. పంచాయతి సర్పంచ్‌లనుంచి జిల్లా పరిషత్ ఛైర్మన్ వరకు ఏ స్థాయిలోనూ ప్రజాప్రతినిధులకు ఎటువంటి అధికారాలూ లేవు. అంతా అధికారుల పెత్తనమే! నిధుల విషయంలో గాళ్ళను పంచాయతీలు. పంచాయతీ మండలులను మరీ నీరుగార్చివేస్తున్నారు. జి ప నుంచి, కలెక్టర్‌నుంచి నేరుగా పంచాయతీలకు నిధులు మంజూరౌతున్నాయి. జి ప్ర ప లోనే ఏ గ్రామంలో ఏ పని ఎంత అంచనాతో నిర్వహించాలో నిర్ణయమై పోతున్నది. మండలాధ్యక్షులు పోస్టుమ్యాన్లుగా మారిపోతున్నారు. పనుల కేటాయింపు, నిర్వహణ, నిధులఖర్చు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరే చేసేటప్పుడు ఇక మండలాధ్యక్షులు చేయడమేమిటి? ఇళ్ళ నిర్మాణం, ఎన్‌ఆర్‌ఇపి, షెడ్యూలుకులాల సహకార సంఘం, డిఆర్‌డిఏ పథకాలతో మండలాధ్యక్షులకు ప్రమేయమేలేదు. అధికారుల బదిలీలతో సంబంధంలేదు.

సర్పంచ్‌లకు చీపురుకట్టకొనే స్వతంత్రంకూడాలేదు, ఎన్ఎంఆర్‌ల నియామకానికి అధికారంలేదు. అంతా అధికారుల దయాధర్మంపైన ఆధారపడాలి. రక్షిత సీటి పథకాలవంటి వాటి భారం పంచాయితీలపైనే పడుతూంది. పైగా పనుల్లో వస్తుందిన వాటాలను కోత పెట్టారు.

అన్నివిధాలుగా, అన్నిరూపాలలో పంచాయితీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నది ప్రభుత్వం. ఏ ఉద్దేశ్యంతో అయితే మండల విధానం ప్రవేశపెట్టి, కోట్ల ఖర్చుతో ఎన్నికలు జరిపారో ఇప్పుడా ఉద్దేశ్యం నెరవేరకపోగా, పంచాయితీలు దిష్టిబొమ్మలుగా తయారౌతున్నాయి. ఇప్పటికైనా మించిపోయిందిలేదు, ముఖ్యమంత్రి తన నియంతృత్వ పోకడలను విడనాడి పంచాయితీలకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను కల్పించాలి, ప్రజాప్రతినిధులకు అధికారాలను పునరుద్ధరించాలి; స్థానిక సంస్థలపై అధికారుల పెత్తనాన్ని నివారించాలి. వాటికి పుష్కలంగా నిధులు సమకూర్చి, ప్రజాప్రతినిధులకు అజమాయిషీ అప్పగించాలి. అప్పుడే పల్లెల స్థాయిలో ప్రభుత్వ నిర్వహణలో ప్రజలకు భాగస్వామ్యం లభిస్తుంది. పల్లెలూ బాగుపడుతాయి. కళ్ళాలన్నీ తమ చేతిలో పట్టుకుని పరుగు తీయమందే ఫలితం వుండదు.

జమీన్ రైతు

17-6-1938

యుద్ధవార్తలు

చీనా జపాను యుద్ధంలో రాను రాను చీనాకు విజయసూచనలు కన్పిస్తున్నాయి. చీనాకు విజయసూచనలు అంటే జపానుకు అపజయాలు కల్గుచున్నాయన్నమాట.

ఆంధ్రుల పెన్నిధానము

ఘన విద్య, పరిశ్రమలు, వ్యవసాయము, నీటిసాగు, రాకపోకల వసతులు మొదలైనవి అభివృద్ధిచెందాలంటే మనం బాగుపడాలంటే, తుదకు కాంగ్రెస్‌లో కూడా మనం తగినంత ప్రయోజకత్వం చూపిందాలంటే, మనం ప్రత్యేకాంధ్ర రాష్ట్రం సాధించితీరాలి. పరిస్థితులను బట్టిచూస్తే, కాంగ్రెసు ఆంధ్ర జాతిపాలిట శోకచక్రవర్తి. మన ఆంధ్రోద్యమాన్ని పూర్తిగా అణచివేసింది. ఉత్కళంలో కొంగాడ చేరడానికి ... ఆంధ్రులు ... ఆంధ్ర దేశమంతా ప్రత్యేకాంధ్ర రాష్ట్రం అవసరమని గోల చేస్తూంది. ఆంధ్ర శాసనసభ్యులు గుల మూలమున్నది. ... ప్రజల కోర్కెలకు భేదం కూడదా?

50 ఏళ్ల క్రితం ఈ వారం

కుక్కన పేలయి పోవడానికి గల రహస్యం ఏమిటి? అరవవాని ప్రాతినిధ్యం వస్తుందనా? లేక పదవీవ్యామోహమా?

విశాఖపట్నం యంగ్ మెన్స్ అసోసియేషన్

వెంకటగిరివార్తలు

జమీందారుజులుం

పోలీసు స్టేషనుకును, తాలూకా మంటపమునకు సుమారు 2½ ఫర్లాంగుల ...

పోలీసులయొక్కయు జమీన్‌దారుని లాబేదారులయొక్కయు దౌర్జన్యము

ఈ 18 వ తేదీ యుదయము శ్రీ సెన్సు రేడు అనే మెజిస్ట్రేటువారి సమక్షంలో ఉత్సవము నిరాటంకముగా జరిగిపోయెను. ప్రతిసంవత్సరము ఇందుకు గ్రామాదులనుండి అంటీలు వచ్చుకేగాక తిరునాల వేడుకలు చూచుటకు వచ్చినవారి వలన కూడా ఈ రథము లాగబడుచున్నది. ఇంతమాత్రముతో పోక పోలీసువారును, జమీన్‌దారుని లాబేదార్లను ఏమియు తెలియని గ్రామాదుల నుండి వచ్చిన కాంగ్రెసుని నిర్బంధముచేసి దౌర్జన్యముగా వారిపై బడి పలువిధములుగా రథములను లాగుటకు హింసించుచున్నారు.

ఎన్టీరామారావు ఇంక గద్దె దిగితీరాలి!

ముఖ్యమంత్రి రామారావు ప్రవర్తన మరీ నీతిబాహ్యంగా వుంది. తన ఇమేజిని పెంచుకునే దుగ్ధతో పల్లెల బాట్లని పావుగా వాడుకుని, ప్రలోభపెట్టి చివరకు ఆ నాటకంలో ఆ అమాయక యువకుడిని బలిపశువును చేశాడు ఎన్టీఆర్, తదిగద్దతో గూండాలకో సేవాడిలాగా ప్రవర్తించాడు; రాష్ట్రానికి ఈ ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు అయనకు ఇంకలేదు. ప్రతిదీ కాంగ్రెస్ కుట్రఅని బుకాయిస్తూ, ప్రజలను అడ్డం పెట్టుకుని ఎంతో కాలం ముఖ్యమంత్రిగా కొనసాగలేడు ఎన్టీ రామారావు. తనతప్పులన్నింటినీ కాంగ్రెస్ మీదకు తోసివేయ వచ్చనే ఒక ధీమా అయనకుంది. తానేమి చెప్పినా ప్రజలు గుడ్డిగా నమ్ముతారని భావిస్తున్నాడు. ఎన్టీఆర్ కల్లబొల్లిమాటలకు మోసపోకుండా, ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడులపైద కఠినచర్య తీసుకోవాలని న్యాయమూర్తులకు మా మనవి.

-ఎన్. రామచంద్ర,
నెల్లూరు ఎస్. గోపాలకృష్ణ

ఫలితాలు సిగ్గుచేటు

కావలి జి. వి. వ. బాలుర పాఠశాలం పదోతరగతిలో సాధించిన ఫలితాలు

జనవాణి

చూస్తుంటే సిగ్గుచేటుగా వుంది. 27 శాతం ఫలితాలు సాధించడం లేదు. ఇంతంత పెద్ద బిల్డింగులు, హంగు ఆర్భాటాలు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది ఎందుకు దండగ! ఒకప్పుడు జిల్లాలోనే పేరెన్నికగన్న ఈ పాఠశాల ఎంత అధ్వాన్నమైంది? ప్రక్కనే వున్న మున్సిపల్ స్కూలు కూడా అంతే! 24 శాతం ఫలితాలు సాధించి తీరి పరువు తీసింది.

కావలి -ఎల్. సుధాకరరెడ్డి

నాగినేని వెంకయ్యకు అశృతర్పణం

ప్రజాసేవకుడు, రైతు జన బాంధవుడు నాగినేని వెంకయ్యగారి మరణవార్త ఆశని పాతమైంది. చివరిరోజు వరకూ రైతాంగానికి గిట్టుబాటుధర కోసం పోరాడిన మహనీయుడు ధరల నిర్ణాయక సంఘ సభ్యుడు శ్రీ నాగేశ్వరరావుకు వెంకయ్యగారి లేఖలు అధారం చేసుకుంటూ ప్రభుత్వానికి తగిన సలహాలివ్వమని రెండు వారాల క్రితమే చెప్పాను ఆంధ్ర గ్రంథాలయ ట్రస్టుకు శ్రీ పాతూరి శర్మాజీ వారేగదా పట్టుకొమ్మ స్వయంకృషితో పండితుడైనాడు. నాతో, వేయూడ జైలులోవుంటూ రైతాంగ విద్యా

కొరవ 7 వ పేజీలో

చెవి వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే మెదడు దెబ్బతినే ప్రమాదముంది!

[illegible] ... పెద్దగా ప్రయోజనం వుండకపోవచ్చు.

డాక్టర్ వై. ఎన్. రెడ్డి
ఎం. బి. బి. ఎస్., డి.ఎల్.ఓ.(మద్రాసు); ఎఫ్.ఎ.ఎం.ఎస్.(వియన్నా)

జాగ్రత్తగా చెవులను కాపాడుకోవాలి.

చెవికి సంబంధించిన వ్యాధులు నాలుగు రకాలు. అవి చెవి నొప్పి, చీము కారడం, గాయాలు, చెవుడు. వీటిని వివరంగా తెల్సుకుందాం!

చెవిలో నొప్పి చెవికి సంబంధించిన వ్యాధుల వల్లగానీ, చెవికి సంబంధం లేని వ్యాధుల వల్లగానీ రావచ్చు. కుదుపులు, [illegible]

అతిగా శబ్దాలు వినిపించే ప్రదేశాలలో పని చెయ్యడం, ఎక్కువగా శబ్ద కాలుష్యానికి గురయ్యే ప్రాంతాల్లో నివసించడంవల్ల చెవి నొప్పిగా అనిపించవచ్చు. వయసు పైబడినవారికి వృద్ధాప్య లక్షణంగా సహజంగానే చెవికి వినికిడి శక్తి తగ్గుతుంది. చెవి నొప్పి ఎందువల్ల వస్తుందో డాక్టరు చేత పరీక్ష చేయించుకుని, చికిత్స చేయించుకోవాలి. ఆలస్యం చేసినా, నిర్లక్ష్యం చేసినా కర్ణభేరిదెబ్బతినిచెవుడువచ్చేప్రమాదముంది.

చెవిలో చీము కారడం చెవి వ్యాధికి మరొక లక్షణం. పెద్దల్లో, పిల్లల్లో చాలా కాలంగా చీము కారడం గమనిస్తుంటాము. చెవిలో చీము వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి అని కొందరనుకుంటారు. ఇది పొరపాటు. చెవిలో చీము కారుతుంటే కర్ణభేరికి రంధ్రం పడిందని గ్రహించాలి. డాక్టరును సంప్రదించాలి.

కర్ణభేరి మధ్యలో రంధ్రం వుంటే అంత ప్రమాదం లేదు కానీ కర్ణభేరి అంచున రంధ్రం వుంటే ప్రమాదకరం. ముక్కు వెనుక భాగాన్ని, చెవిని కలిపే యూస్టేషియన్ ట్యూబ్ ద్వారా టాన్సిల్స్, అడినాయిడ్స్ ఇన్‌ఫెక్షన్ చెవిని చేరి, కర్ణభేరి మధ్యలో రంధ్రం కలిగిస్తుంది. కర్ణభేరికి దగ్గరలో వుండే మాస్టాయిడ్ అనే ఎముకలో ఇన్‌ఫెక్షన్‌వుంటే కర్ణభేరి అంచున రంధ్రం ఏర్పడుతుంది. ఇది చాలా ప్రమాదకరం, ఎందుకంటే అక్కడ వున్న ఇన్‌ఫెక్షన్ మెదడుకు వ్యాపించి, మెదడుకు, దాని పొరలకు వ్యాధులు కలగజేస్తుంది.

కర్ణభేరి మధ్యలో కలిగే రంధ్రం పెద్దదయ్యే ప్రమాదం లేదు. దీన్ని కలగజేసిన ఇన్‌ఫెక్షన్ ఎక్కడ నుండి వస్తున్నదో గమనించి, తగిన చికిత్స చేస్తే, ప్లాస్టిక్ సర్జరీద్వారా రంధ్రాన్ని మూసివేయవచ్చు, కానీ కర్ణభేరి అంచునవచ్చే రంధ్రంవుండి, మాస్టాయిడ్ ఎముకలో ఇన్‌ఫెక్షన్ వుంటే "మాస్టాయిడెక్టమీ" ఆపరేషన్ చేసి, మెదడుకు ప్రమాదాన్ని నివారించాలి. దీర్ఘకాలంగా చెవిలో చీము కారుతున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.

ఇకమూడోది చెవికిగాయాలు: పిల్లలకూ, పెద్దలకూ తరచూ ఏదో ఒకవిధంగా చెవికి గాయాలు తగులుతుంటాయి. అందుబాటులోవున్న పిన్నులు, పుల్లలు, పెన్సిల్ మొనలతో చెవ్వులో గులిలి తీయబోవడం, పిల్లలను ఇంట్లో పెద్దలుగానీ, స్కూలులో ఉపాధ్యాయులుగానీ చెవిపైన కొట్టడంవల్ల గాయాలు తగుల్తాయి. ఒక్కొక్కసారి రక్తంకూడా కారుతుంది. ఈ గాయాలు కర్ణభేరికిగాని, కర్ణభేరి వెలుపల చెవికిగానీ తగిలివుండవచ్చు. రక్తం కారిన వెంటనే చాలామంది ఆత్రంగా చెవిలో చుక్కల మందు వేస్తారు. అయితే చెవిలో గాయం ఏ ప్రదేశంలో తగిలిందో నిర్ధారణ చెయ్యకుండా చెవిలో మందు వెయ్యకూడదు. ఎందువల్లనంటే గాయం కర్ణభేరికి బయట తగిలితే చెవిలో మందు వెయ్యడం ప్రమాదకరంకాదు; కానీ గాయం కర్ణభేరికే తగిలివుంటే మందువల్ల ప్రమాదముంది. మందు వేయకుండావుంటే కర్ణభేరికి తగిలిన రంధ్రంలో కొత్త పొర ఏర్పడి రంధ్రం మూసుకుపోతుంది. మందువేస్తే కొత్తపొర ఏర్పడే అవకాశం వుండదు. రంధ్రం శాశ్వతంగా వుండిపోతుంది.

చెవి వ్యాధులలో ముఖ్యమైంది చెవుడు. ఒక చెవిగాని, రెండు చెవులుగాని హఠాత్తుగా కొంతకాలం వినిపించకుండాపోవడంగాని, శాశ్వతంగా చెవుడు రావడంగాని జరగవచ్చు.

చెవిలో గులిలి, ముక్కులో, గొంతులో ఇన్‌ఫెక్షన్‌వుండి, దానివల్ల కర్ణభేరిలోపల ఇన్‌ఫెక్షన్ కలిగినా, దీర్ఘకాలం విడవని జలుబు, టట్టు, తంపలమ్మ మొదలైన వైరస్ వ్యాధులవల్లగాని వినికిడికి సంబంధించిన నరాలుదెబ్బతిని హఠాత్తుగా వినికిడి

— తరువ 11 వ పేజీలో

"మాకొద్దీ జమీందారీ బొందు..."



జమీందారి వ్యవస్థపై రామాయణారావుగారు పూరించిన శంఖారావం "మా కొద్దీ జమీందారి బొందు..." [illegible] వేదిక [illegible] ప్రదర్శనగా గానం చేసిన బృందం — ఎం. రాజారావు, మైథిలి, సునీత, లక్ష్మి, మేరి.

కళ్లెదుటే కన్పిస్తున్నా నమ్మలేని అద్భుతం!

హాలంతా చీకటి; భయంకరంగా వినిపించే పాశ్చాత్య సంగీతం; అవిమ్మ చీకటిలో వున్నట్టుండి లైట్లు ప్రసరించడం ప్రారంభిస్తాయి. హాలంతా ఎటుచూస్తే అటు రంగురంగుల లైట్లు ఆకాశంలో నక్షత్రాల్లా గాలిలో తేలిపోతున్నట్లుంటాయి. సంగీత వాద్యాలు జోరుగా తారాస్థాయిని చేరుకుంటాయి. లైట్లు [illegible] సాగిపోతుంటాయి.

పిఛ్రాప్ సైలెన్స్, చీమ చిటుక్కుమంటే వినిపించేటంతనిశ్శబ్దం. వేదికపై తెరమీద వింతవింత రంగుల్లో, రకరకాల ఆకారాల్లో విద్యుద్దీప కాంతులు నాట్యాలు చేస్తుంటాయి. ప్రేక్షకులు ఊపిరిబిగపట్టి [illegible] తదేకంగా చూస్తుంటారు.

తెరతీయగానే కళ్ళముందు మిరుమిట్లు గొలిపే రంగురంగుల మరో ప్రపంచం.

పి. సి. సర్కార్
ఇంద్రజాలం

నమ్మశక్యంగాని మహాద్భుతం. వింత లోకంలో విహరిస్తున్న అనుభూతి.

కళ్ళుమూసి తెరిచేలోగా రెప్పపాటులో వింతవింత దుస్తులుధరించిన అమ్మాయిలు,

తరువ 11 వ పేజీలో

రోడ్ల మరమ్మత్తులోకూడా మరీ అవకతవకలా?

మున్సిపాల్టీయులు సింహపురి రోడ్లను కొత్తగా మరమ్మతుచేసి, తళతళలాడిస్తున్నారు. సంతోషించదగ్గవిషయమే. అయితే అధ్వాన్నంగా వున్న టౌన్‌ప్లానింగ్‌వల్ల రిపేరు రోడ్లను ఒదిలి; డైవర్షన్ తీసుకోవడంతో వాహన చోదకులకు తలప్రాణం తోకకు వస్తోంది. గమనించారా!

స్టోన్‌హౌస్‌పేట, శ్రీరంగరాజపురం, ఉస్మాన్‌సాహెబ్‌పేట, బాలాజీనగర్, ఎ. సి. నగర్, రామ్‌నగర్, కోదండరామపురం ప్రాంతాల్లో రోడ్ల పనులు ముమ్మరంగా ప్రారంభించారు. [illegible] తోలారు: [illegible] రోడ్ల వెంబడి తిరుగుతున్నాయి; కానీ రోడ్లు రోడ్డుకు ఒక తీరు, తెన్నూ అంటూ లేకుండా ఎక్కడపడితే అక్కడ [illegible]

సింహపురి

[illegible] అడ్డంగా పెట్టేసి, రోడ్డు 'బ్లాక్' చేస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రాంత విరోధ్య ప్రారంభిస్తారో, అది ఎన్నిరోజులకు పూర్త

— తరువ 8 వ పేజీలో

రైతులపాలిట శాపంగా మారిన ఆత్మకూరు విద్యుత్ సంస్థ!

ఆత్మకూరు గ్రామీణ విద్యుత్ విద్యుత్ సంఘంపై ఎన్నిసార్లు వ్రాసినా, ఎంతెంత వ్రాసినా దంపడ గ గా నే వున్నట్లుంది. "పవర్ కట్" పుణ్యమా అని దీని పరిపాలన మరీ లోపభూయిష్టంగా తయారైపోయిందట. కరెంట్ కట్ చేయడానికి ఒక వేళాపాళా వుండడంలేదట. చాలా పల్లెలలో ఉదయం 6.30 నుండి రాత్రి 10 గంటల వరకు అసలు సరఫరా ఇవ్వడమే లేదట. కొన్ని పల్లెలలో, ఆత్మకూరు టౌనులో మాత్రం చాలా కొద్దిగంటలు కరెంటు విడిపిస్తున్నారట.

పొత్తివంట సాగుచేస్తున్న రైతులు ఈ కరెంటుతో నరకయాతన అనుభవిస్తున్నారు. ఒక్క ఎకరాకు నీళ్ళు పారించడానికి రెండు రాత్రుళ్ళు పడుతున్నదట. ఆత్మకూరు నాయకులందరూ వెళ్ళి ఎం. డి. గారికి ఎన్నిసార్లు చెప్పారట. కాని ఫలితంమాత్రం శూన్యం తప్పలేదని అందరి ఆరోపణ. ఈ విద్యుత్

జిల్లావార్తలు

సంస్థ తమపాలిట శాపంగా తయారైందని వారి ఆవేదన.

సంస్థ నిర్వహణలోని అవినీతి, అవకతవకలపై కలెక్టర్ సమక్షంలోనే రైతులు రచ్చచేసినా ఎటువంటి చర్యా లేనప్పుడు ఇంకెవ్వరికి చెప్పుకోవాలి? ఏమి చేయాలి అని అడుగుతున్నారు రైతులు. ప్రశాంత మహోపాత్రగారూ మీ కడుపునిండం, దయచేసి ఈ విద్యుత్ సంస్థ విషయంలో నల్లబడి పోతున్నదే. కారణమేమంటారు?

వద్ది కంద్రిగ విరాళం

చిల్లకూరు మండలం వద్ది కంద్రిగ శాంతి ఆశ్రమంలో వేంచేసి వున్న వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానానికి వరగలి గ్రామవాస్తవ్యులు శ్రీ వేమారెడ్డి మునిరెడ్డి వెయ్యిరూపాయలు విలువ చేసే పైకప్పు సామాన్లు విరాళంగా ఇచ్చారట. ఇదిలో దేవస్థానం వంటశాల, భోజనశాలలకు పై కప్పు వేస్తామని ఆశ్రమ వ్యవస్థాపకుడు శ్రీ సేవాదాసు చెప్తున్నారు.

కావలి బీభత్సం

కావలిలో మొన్న 30తేది సాయంకాలం ఉన్నట్టుండి ప్రకృతి విలయతాండవం చేసింది. సాయంత్రం నాలుగు గంటల వరకు అంతా మామూలుగానే వుంది. అయిదు గంటలకు ఆకాశం మేఘావృతమై చిటపట చినుకులు ప్రారంభమైనాయి. కాస్సేపటికి ఉరుములు మెరుపులతో ఎత్తుకున్నది. చూస్తుండగానే నిమిష నిమిషానికి గాలి ఉధృతమైంది. పెనుగాలికి చెట్లకొమ్మలు విరిగాయి; పూరిళ్ళ మీద తాటాకులు ఎగిరిపోయాయి; రైల్వేస్టేషనులో అయితే దాదాపు 40 సిమెంటు రేకులు గాలిపటాల మాదిరి ఎగిరి పడి పోయాయి. చెట్లకొమ్మలు కరెంటు తీగల మీద పడి విద్యుత్ సరఫరా దెబ్బ తిన్నది. కొన్నిచోట్ల స్తంభాలు పంకట్లు పోయినాయి. అంతా కొన్ని నిమిషాల్లో జరిగిపోయింది. మరి కాస్సేపటికే ప్రకృతి శాంతించినా, నష్టం మాత్రం ఇప్పటి కింకా పూడలేదు.

పోలంరాజుగుంట ప్రైవేటు బస్సే మేలు

పోలంరాజుగుంట - నెల్లూరు రూట్‌లో లోగడ ప్రైవేటు బస్సు వుండగా కప్పలదొరువు మీదుగా పోలంరాజుగుంటకు పోయేది. ఇప్పుడు నాలుగునెలలుగా ప్రైవేటు సర్వీసు రద్దుచేసి, ఆర్టీసీ బస్సు తిప్పుతున్నారు. ఈ బస్సు పోలంరాజుగుంటకు ఈదలవాపాలెం మీదుగా పోతుండడం వల్ల కప్పలదొరువు, అడుట్టుపక్కల 14కు గ్రామాలవారు ముత్తుకూరు వెళ్ళడం నానాయాతనగావుంది. ఈ గ్రామాలవారు నిత్యావసర వస్తువులకు వెళ్లాలన్నా, స్కూలుకువెళ్ళాలన్నా ముత్తుకూరు కేపోవాలి కాబట్టి సరైన బస్సుసౌకర్యంలేక ఇబ్బందిపడుతున్నారు. ఆర్టీసీ బస్సునుకూడా ప్రైవేట్ రూట్‌లోనే; అంటే కప్పలదొరువు మీదుగానే నడపాలనీ లేకపోతే ఈరూట్‌లో కొత్తసర్వీసు ప్రారంభించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆర్టీసీ వేళాకు సర్వీసులు మరీఅధ్వాన్నమైనాయని సర్వత్రావిమర్శ వినవస్తున్నది. కారణమేమంటారు?

అనికేపల్లికి ఆర్ టి సి శిక్ష?

తడమర్ల అనికేపల్లి గ్రామానికి ఇరవై ఇరవైఐదురోజులపాటు బస్‌లేదు. గ్రామస్తులెవరో అపుస్కండక్టరును కొట్టారట; అంతే, ఆ బస్సు వూరిమీద అలిగి కూర్చున్నది! కొట్టినవ్యక్తి గ్రామస్తులు పట్టియిస్తే బస్సును రానిస్తామన్నారట. ఆ కొట్టిన వ్యక్తి పరారీలో వున్నారట; ఇక గ్రామస్తులు ఎవర్ని పట్టివ్వాలి?

అసలు కండక్టరుమీదకాని, లేదా బస్

—తరవ 10 వ పేజీలో

కుల్లూరు శిథిలాలయం పునరుజ్జీవనకు పిలుపు!

కలువాయి మండలం కుల్లూరులోని 'అచ్యుతస్వామి' శిధిల దేవాలయాన్ని పునరుజ్జీవింప చేయడానికి పెద్ద ప్రయత్నమే జరుగుతుంది. జిల్లాలోని అత్యంత పురాతన దేవాలయాలలో ఇదీ ఒకటి. ఎన్నివందలేళ్ల నాడు, ఏ పుణ్యాత్ముడు దాన్ని నిర్మించారో తెలుసుకోవడానికి చారిత్రక ఆధారాలు లేనంటి పురాతన గుడి ఇది. వందేళ్ళకు పూర్వం, 1868 లో ప్రచురితమైన బాస్వెల్ మాన్యువల్‌లో దీన్ని ప్రత్యేకంగా ప్రస్తావించివున్నారు. "There is a temple of Vishnu here under the designation of Achyu'udu (Achyuta Swamy). The founder and date of the building is not known. It has no inam, But is supported cheifly by the rich pearl Mer hants who lived here" అని వ్రాశారు ఆ మాన్యువల్‌లో!

ఈ ఆలయప్రాంగణంలో చెన్నకేశవస్వామి, అచ్యుతస్వామి ఆలయాలున్నాయి. మూలవిరాట్టులో అచ్యుతస్వామికి చతుర్భుజాలున్నాయి. శంఖచక్ర గదాయుధాలు ధరించివున్నారు. ప్రక్కన శ్రీదేవి భూదేవి విగ్రహాలున్నాయి.

—తరవ 10 వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

గవర్నరు

రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి 21వ తేదీ నెల్లూరు వస్తున్నారు. ఆ రోజు ఉదయం నెల్లూరు టౌన్‌లో బ్యాంకు భవన ప్రారంభోత్సవాల వంటి కార్యక్రమాలు; మధ్యాహ్నం మొదలి, పరగణి రూపాంతర భవనాలకు శంకుస్థాపనలు; రాత్రి గూడూరు మకాం.

22వ తేది ఉదయం విద్యానగర్ ఇంజనీరింగ్ కాలేజీ మెకానికల్ బ్లాకు ప్రారంభోత్సవం. తర్వాత వాకాడులో గిరిజన ఆడిటోరియం, కోట మండల్, ముస్లిం సమ్మేళనం పాల్గొనవచ్చు; సాయంత్రం నగరాజుపట్నం రెడ్ క్రాస్ సంస్థ పనితీరుపై పరిశీలన. రాత్రికి మద్రాసు పయనం.

అనధికారికంగా తెలుస్తున్న పర్యటన కార్యక్రమ వివరమిది. అధికారిక వర్తమానం ఇంకా రాలేదు.

జనార్దనరెడ్డి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి 17 తేది నెల్లూరు వచ్చారు. హైదరాబాద్ కాంగ్రెస్ భవనంలో జరిగిన విస్తృతసమావేశంలో పార్టీని కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న సెమినార్ విషయమై చర్చలు జరిపారు.

18 తేది వాకాడులో వుంటారు; 19 తేది పిల్లకూరు మండలంలో ప్రజాసన్నిహిత యాత్ర.

శ్రీనివాసులు రెడ్డి

మాజీమంత్రి, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి 28 తేది నెల్లూరు వస్తున్నారు. ఆదేరోజు కలువాయి, 29 నాయుడుపేట, 30 తేది రాపూరులలో బహిరంగసభలలో ప్రసంగిస్తారు.

సేవాదళ్ తరఫున ఆయన జిల్లా పర్యటన చేయడం ఇది నాల్గవసారట; మొదట ఎ సి సెంటర్లలో ప్రదర్శన పూర్తయింది; ప్రస్తుతం 'బి' సెంటర్లలో ఆడుతున్నది...సినిమాల లాగా!

ప్రజా సన్నిహితయాత్ర

19 తేది కాంగ్రెస్ నాయకులు నేదురుమల్లి జనార్దనరెడ్డి, ఆనం సంజీవరెడ్డి, జి. కాం. అధ్యక్షుడు కె. వి. సుబ్బారెడ్డి, జె. కె. రెడ్డి, శాసనసభ్యులు, మండలాధ్యక్షులు పిల్లకూరు మండలంలోని పిల్లకూరు, రెబ్బపల్లి, ...కూరు, ...కూరు ఎగువరాజుపాళెం, కడివేడు, చిన్నమరగారిపాళెం గ్రామాలు పర్యటించి ప్రజలయోగక్షేమాలు విచారిస్తారట. పిల్లకూరులో మండలకాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు; తక్కిన అన్ని రోడ్ల కాంగ్రెస్ పతాకాలు ఆవిష్కరిస్తారు.

'ప్రజా సన్నిహితయాత్ర' అని పేరు పెట్టిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్నివర్గాల, స్థాయిల కాంగ్రెస్ నాయకులందరూ పాల్గొనడం విశేషమనుకుంటే గొప్ప విశేషమే మరి!

తిమ్మారెడ్డి

మాజీమంత్రి, రాష్ట్ర స్వాతంత్ర్య సమరయోధుల సంఘాధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి 24 తేది నెల్లూరు వస్తున్నారు. జిల్లాలోని స్వాతంత్ర్య సమర యోధులందరూ ఆయన్ను కలిసి తమ కష్టాలువెళ్ళబోసుకోవచ్చని తెలియజేస్తున్నారు, జిల్లా అధ్యక్షుడు శ్రీ కె. ఎల్. నారాయణరావు.

చక్కెర ఫ్యాక్టరీ

కోవూరు చక్కెర ఫ్యాక్టరీ ఎన్నికలు గరంగరంగా, రంజురంజుగా వున్నాయి. మొత్తం ఓట్లు వెయ్యి లోపే (948); అయినా సాధారణ ఎన్నికలకంటే ఉధృతంగా ప్రచారం జరుగుతుంది. ఫ్యాక్టరీ నియోజకవర్గ పరిధి విశాలమైనది. ఊరికి ఒకరు, ఇద్దరు కంటే ఎక్కువ ఓటర్లులేరు. ప్రచారంలోవున్న అభ్యర్థులకు కాళ్ళు అరిగిపోతున్నాయి; కార్ల పరుగులు పెరుగుతున్నాయి. చేర్మన్‌తోపాటు మొత్తం 14 డైరక్టర్ స్థానాలకు ఎన్నిక జరగవలసి వుంటుంది. అందులో ఒకటి ఫ్యాక్టరీ ఉద్యోగుల ప్రతినిధి. కాంగ్రెస్ పార్టీకిచెందిన సామంతు సుబ్బారెడ్డి ప్యానల్ రెండు డైరక్టర్ సీట్లను పోటీలేకుండానే గెల్చుకున్నది. కోవూరు గిరిజన స్థానంలో రెండే రెండు ఓట్లున్నాయట; వాళ్ళిద్దరూ కాంగ్రెసీయులు కావడంతో పేచీలేకుండా పోయింది. బుచ్చిరెడ్డిపాళెం నుంచి శ్రీ అత్తిపల్లి వెంకట్రామరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనాడు. ఆయనా కాంగ్రెస్ మద్దతుదారుడే; ఆయన పాపిరెడ్డి బావమరది, మేనల్లుడు అనే విషయం పాఠకులకుతెలుసుననుకుంటాము. ఇనమడుగునుంచి పోటీలేకుండా ఎన్నికైన మాగుంట అమరనాధరెడ్డి మాత్రం తాను స్వతంత్రుడనని ప్రకటించాడు.

రెండు డైరెక్టర్ షిప్‌లు ఉచితంగా కొట్టేయడంలోనేకాదు; ప్రచారంలో, ఓటర్లను ఆకర్షించడంలోకూడా సామంతు సుబ్బారెడ్డే ముందు మిగులుతున్నారు. చాలా కాలంనుంచి ఈ ఎన్నికకోసం వేచిచూస్తున్న వాడు కావడంతో, ఓటర్లందరితో వ్యక్తిగత పరిచయాలు పెంచుకోవడంతో సుబ్బారెడ్డి రథం నల్లేరు బండి నడకగానే సాగిపోతుంది. వ్యక్తిగా పెద్దపేరులేకపోవడం, సమితి అధ్యక్షుడుగా సమర్థతనిరూపించుకోవడం, ఫ్యాక్టరీసమస్యలు అవగాహన చేసుకున్నవాడు కావడం, చక్కెర పరిశ్రమం అధ్యయనానికి మహారాష్ట్ర అంతా తిరిగి వచ్చినవాడు కావడం ఆయనపట్ల ఓటర్లలో అభిమానాన్ని పెంచుతున్నాయి. కాంగ్రెస్ నాయకులందరూ అరమరికలు లేకుండా పనిచేయడం ఇంకా అదృష్టమనుకోవాలి. నేదురుమల్లి జనార్దనరెడ్డి, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఒకే అభ్యర్థిని బలపరచడం మనం కలలోనైనా వూహించగలమా? వీరే కాదు, మేనకూరు, జె.కె. తదితర నాయకులందరూ కాలికి బలపాలు కట్టుకుని తిరుగుతున్నారు.

చివరి నిముషంవరకు గండిపేట ఆదేశం రాక సందిగ్ధంలో వుండిపోయిన ఓబుల రెడ్డిగారు ప్రచారంలోకూడా వెనుకబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాపి రెడ్డి

—కొరవ 7 వ పేజీలో

పదవ తరగతిలో కావలికి నాల్గవరాంక్

పదవతరగతి పరీక్షలలో రాష్ట్రంలో బాలికలలో నాల్గవర్యాంక్ సాధించిన కావలి విద్యార్థిని పి. కాంతి

నెల్లూరు ముచ్చట్లు

(8 వ పేజీ కొరవ)

[illegible] ... 'స ం ఏ మ స మ' [illegible] ... [illegible] ... [illegible] ... [illegible] ... [illegible] ... తెలుగుదేశంలో కూడా

అప్పుపక్షాలు కలిసి పనిచేస్తున్నాము.

[illegible] ... సుబ్బారెడ్డిగారితోనే [illegible] ... [illegible] ... [illegible].

సూళ్ళూరుపేట గ్రామపంచాయితీ

ఆర్. ఓ. సి. నం. 189/88-ఎ-2 — తేది 16-6-88

వేలం ప్రకటన

నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేట గ్రామపంచాయితీ కార్యనిర్వహణాధికారిగారిచే గాని, లేక వారి అనుమతిపొందిన వారిచేగాని ఈ క్రింద తెలియపరచిన వేలములు తేది 26-6-88 శనివారము సాయంకాలము 3 గం॥ నుండి పంచాయితీ కార్యాలయములో బహిరంగవేలం జరుపబడును. వేలంలో పాల్గొనువారు వారికెదురుగా చూపబడిన ధరావత్తు సొమ్ము చెల్లించి, సరియగు సాల్వెన్సీ మరియు ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికేట్లు దాఖలుపరచవలయును. ఇతర పూర్తి వివరములకు కార్యాలయము పనివేళలందు తెలిసికొనవచ్చును.

సాల్వెన్సీకి సంబంధించిన ఆస్తి సూళ్ళూరుపేట రెవెన్యూమండల పరిధిలోనిదై యుండవలయును. ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికేటు సాల్వెన్సీ సర్టిఫికేటుతో దాఖలు చేయవలయును సాల్వెన్సీకి బదులు నిర్ణయించిన ధరావత్తు నగదురూపములో చెల్లించి పాటలో పాల్గొనవలయును. వేలంలో పాల్గొనువారు స్వయముగా హాజరయి నిర్ణయించిన ధరావత్తు చెల్లించి వేలములో పాల్గొనవలయును.

వేలము వివరము	వేలం కాల పరిమితి	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ సర్టిఫికేటు విలువ మొత్తం	సాల్వెన్సీ సర్టిఫికేటుకు బదులు చెల్లించవలసిన నగదు మొత్తం	వేలంనకు చెల్లించవలసిన ధరావత్తు
NSR [illegible] [illegible] [illegible] [illegible]	1-7-1988 నుండి 30-6-1989 వరకు అనగా [illegible]	16000/-	10000/-	200/-

నోట్: NSR [illegible] 11వ [illegible] [illegible] 11వ [illegible] తేది 26-6-88 సాయంకాలము 6 గం॥ వరకు అర్జీలు స్వీకరింపబడును.

ఎస్. వెంకటాచలం
కార్యనిర్వహణాధికారి

ప్రతిభకు అదృష్టం తోడైతే

ప్రతిభకు అదృష్టం తోడు కావడమంటే బంగారానికి తావి అబ్బినట్లేగదా! అటువంటి మేధావంతుడు, అదృష్టశాలి నెల్లూరీయుడైన శ్రీ పి. వి. ఎస్. రావు.

ఈయన పూర్తి పేరు పార్లపల్లి వెంకట శ్రీనివాసరావు: ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ పి. రాజగోపాలయ్య కుమారుడు.

శ్రీనివాసులు బొంబాయి ఐ. ఐ. టి. లో ఎం. టెక్. సీటు సంపాదించుకున్నాడు; ఫస్ట్‌క్లాస్ సెకండ్ ర్యాంక్‌లో పాస్‌అయ్యాడు. తర్వాత తనంతటతానే ప్రయత్నించుకొని అమెరికాలోని న్యూజెర్సీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సీటు సంపాయించుకున్నాడు; సీటుతోపాటు మెరిట్ స్కాలర్‌షిప్పు పొందగలిగాడు; 1988మే ఆఖరకు కంప్యూటర్ కోర్సులో ఎం. ఎస్. పట్టభద్రుడయ్యాడు.

డిగ్రీ చేతికి వచ్చిందోలేదో, అమెరికాలో ఉద్యోగము వెతుక్కుంటూ వచ్చింది. ఒక పెద్ద కంపెనీలో సంవత్సరానికి 40,000 డాలర్ల వేతనం. అంటే సంవత్సరానికి షుమారుగా రూ 5,60,000 లు; నెలకు రూ 46,000 ల జీతం! జూలై 1 తేది ఉద్యోగంలో చేరాడట. ఇంతకూ ఆ అబ్బాయి వయస్సు ఎంతో తెలుసా.-23!

తల్లిదండ్రుల పుణ్యఫలం ఇది. ప్రతిభా సమన్వితుడైన చిరంజీవి శ్రీనివాసులుకు మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

సినిమా పిచ్చికి పిల్లవాడి బలి!

సినిమా పిచ్చి యువతరంలోనే కాదు, బాలతరంలోకూడా ముదిరి పాకానపడుతూంది. మరి చిరంజీవి సినిమా అయితే వంటిమీద బట్టకూడాలేని పసిపిల్లకాయలు సైతం వేకువఝామునుంచి సినిమాహాళ్ళ దగ్గర పడికాపులుకాస్తూ కన్పిస్తున్నారు.

మొన్న 10తేది చిరంజీవిదే, 'ఖైదీ నంబర్ 786' చిత్రం అర్చనథియేటరులో విడుదలైంది. మామూలుగానే జనం వేలం వెర్రిగా ఎగబడ్డారు. లోపలకు తోసుకొని వస్తున్న ఆ పిచ్చిమూకను బలవంతంగా బయటకు నెట్టి, గేటు వేయబోయారట. ఆ గందరగోళంలో మొవర్ల రామకృష్ణ అనే పదేళ్ల పిల్లవాడు మూయబోతున్న గేటుకు, గోడకు మధ్య ఇరుక్కుపోయాడట. గేటు బరువుకు పాపము పసికందు తల చితికి చిదురై పోయింది. అక్కడే ప్రాణాలు వదిలాడు.

దారుణమేమిటంటే తమ కళ్ళముందే ఒక పసికందు ప్రాణాలు పోగొట్టుకున్నా సినిమాపైపు పూర్తిగా తలకెక్కిన మాన [illegible] లేని జనం, శవాన్ని దాటుకుంటూ వెళ్ళి, ఈలలు కొడుతూ సినిమాచూసి వచ్చారట. హాలు యాజమాన్యం ఆ ఒక్కపూట ప్రదర్శనను నిల్పి, సానుభూతి వ్యక్తంచేసివుంటే బాగుండేదికదా!

[illegible] సినిమా [illegible] సినిమాలకు పంపే చల్లచంద్రమౌళి హృదయవిదారకమైన రామకృష్ణ మరణం గుణపాఠం కావాలి!

పదవతరగతి ఫలితాలు

పదవతరగతి ఫలితాలు అందిన వరకు మరికొన్ని ఇస్తున్నాము. బ్రాకెట్ లోనివి ఫస్ట్ క్లాసులు.

స్కూలు	హాజరైన వారు	ఉత్తీర్ణులు	శాతం
సైదాపురం	66	48(26)	77
కావలి (పాత)			
మున్సిపల్	48	24(4)	50
కామిరెడ్డిపాడు	29	14	48
ఎ. బి. ఎం.			
(కావలి)	137	37(17)	28
బ్రాహ్మణక్రాక	48	13(3)	27
జలదంకి	33	7(1)	22
దాసిరి కొండ	52	6	12

రాపూరు ఇంటర్

రాపూరు ప్రభుత్వజూనియర్ కాలేజి ఇంటర్ ఫలితాలు ఆలస్యంగా అందాయి. పరీక్షకు హాజరైనవారు 98, పాసైనవారు 27, ఫస్ట్‌క్లాసులు 3, శాతం 29.

మరణాలు

నెల్లూరులో ప్రప్రథమంగా ఒక సినిమా పత్రికను పెట్టి నడిపిన శ్రీ దేగా రాధాకృష్ణ (54) హైదరాబాదులో గుండెపోటుతో మరణించాడు.

రాధాకృష్ణ మొదట మొదట జమీన్‌రైతుకు సినిమా ప్రశ్నలు పంపేవాడు; శీఘ్రసిగ్గుగా వుండేవాడు; తర్వాత పత్రిక పెట్టాడు; సినిమా నటీనటులతో పరిచయాలు పొందాడు; వారి సహాయంతో ప్రకటనలతో పత్రిక నడిపేవాడు; నిష్కపటి, నిరాడంబరుడు; కదిలిస్తే గలగల మాట్లాడేవాడు; ఏ నటుడు, ఏతార ఎంత ఖర్చుడు అని తమాషాగా అడిగినా దాపరికం లేకుండా చెప్పేసేవాడు; బహుశా 'నెప్తా' స్థాపకుడు రాధాకృష్ణేనని జ్ఞాపకం. అతనితోటే ఎందరో సినిమా పత్రికలు పెట్టారు; అతనిది నిల్చిపోయింది, అన్నీ నిల్చిపోయాయి.

ఎందువల్లనో ఇటీవల కనుపించేవాడు కాదు. ఏమైనా కపటంలేని ఒక సరదా మిత్రుడు రాధాకృష్ణ.

• • •

మాజీ మునిసిపల్ కౌన్సిలరు, సూపర్ చైర్మన్‌గా పేరుగన్న జి. భాస్కరరామరెడ్డి, 'నెప్తా' సుందరరామరెడ్డి సోదరుల మాతృమూర్తి శ్రీమతి వెంకటసుబ్బమ్మ (78) [illegible] తేది కాలధర్మం చెందింది. ఆమెకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె.

పై కుటుంబాలవారికి మా సానుభూతి తెలియజేస్తున్నాము.

నీటిమట్టం

సోమశిల రిజర్వాయరు (7-6-88 తేది)	2.20	టి.ఎం.సి.
కనిగిరి రిజర్వాయరు	,, 16.6	అ.
నెల్లూరు చెరువు	12.5	అ.

★

జనవాణి

(8 వ పేజీ కొరవ)

లయంవలె, రాజకీయ ఖైదీలకు విద్యాలయం నడుపుటలో నాకుతోడైరి. శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారికి రైతురక్షణ సలహా లిస్తుండిరి. నెల్లూరు వెంకటరామానాయుడు గారికి, నాకు నెల్లూరు, ప్రకాశం జిల్లా రైలాంగ రక్షణలో కుడిభుజమైనారు. వారి మరణవార్త నమ్మశక్యంకాకున్నది. వారి ఆత్మకు శాంతి కలుగుగాక.

న్యూఢిల్లీ — అవార్యకంగా

ఇల్లు అమ్మబడును

నెల్లూరు టౌను, [illegible] నగర్, [illegible] సూళ్ళర్ వెనుక వీధి, సాయిబాబానగర్ డోర్‌నంబర్ 20/89k7 గం 23 అంకణముల స్థలం. అందులోని 12 అంకణముల కట్టుబడి అమ్మబడును.

బి.వి. స్వర్ణకుమార్ రెడ్డి

In the Court of the District Judge, Cuddapah
IA No 101/88
in
OP No /88

Shaik Allisaheb and another -Petitioners.

Vs

1 K.V. Manikyam
S/o not known
T. M. W. 7659. Goods Vehicle Owner,
Thival Kovar Street
Periar Nagar, Madras.

2 R. Armugam
S/o C. Raja Battar
Ambupattu, Vanambadi.
-Respondents

Note -- పైనెంబరుగల IAలో 1, 2వ రెస్పాండెంట్లు అయిన మీకు హాజరు పరచుటకుగాను 30-6-88 తేదిన వాయిదా ఉన్నది. మీరు ఆ తేదిన ఉదయం 10 గంటలకు కోర్టుకు హాజరుకావలెయును లేని యెడల మిమ్ములను కోర్టువారు Exparteగా తీర్మానించబడుదురు. మీకు ఎన్నిసార్లు సమన్సుపంపినా కోర్టుకుహాజరు కాలేదు. మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నయెడల పై తేదిన అనగా 30-6-88 వ తేదిన 10 గంటలకు కోర్టుకు హాజరుకావలయును. లేనియెడల కోర్టువారు మిమ్ములను ఎక్సపార్టీగా తీర్మానించబడుదురు.

S. Harindranath
Advocate for Petitioner

In the Court of the District Judge, Cuddapah
IA No 102/88
in
OP No /88

Shaik Allisaheb and another -Petitioners

Vs

1 K.V. Manikyam
S/o not known
T.M.W. 7659. Goods Vehicle Owner
Thivol Kovar Street
Periar Nagar, Madras

2 R. Armugam
S/o C. Raja Battar
Ambupattu, Vanambadi
-Respondents

పై నెంబరుగల IAలో 1,2వ Respondents అయిన మీరు హాజరుపరచుటకుగాను 30-6-88 తేదిన వాయిదా ఉన్నది. మీరు ఆతేదిన ఉదయం 10 గంటలకు కోర్టుకు హాజరు కావలెను లేని యెడల Respondents యిద్దరికి కోర్టువారు Exparteగా తీర్మానించబడుదురు. మీకు ఎన్నిసార్లు Summons పంపినను కోర్టుకుహాజరు కాలేదు, మీకు ఏమైన ఆక్షేపణ ఉన్నయెడల పైతేదిన అనగా 30-6-88వతేదిన 10గంటలకు కోర్టుకు హాజరు కావలయును లేనియెడల కోర్టువారు మిమ్ములను exparte చేయుదురు.

S. Harindra Nath
Advocate for Petitioner

కోవూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మున్సిఫ్ వారి కోర్టులో

O.S. No 85/88

కాంట్రీకుల రమణమ్మ -వాది

మేనేజింగు డైరెక్టరు, కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, కోవూరు -ప్రతివాది

జనరల్ నోటీసు

ఇందుమూలమున యావన్మందికి తెలియజేయడ మేమనగా పై నెంబరున వాది, చనిపోయిన తన భర్త కాంట్రీకుల అప్పారావుకు వారసురాలనని Legal Heir సర్టిఫికేటును ఇప్పించవలెనని కోరి దావా దాఖలు చేసి వున్నందున ఎవరికైనను ఏవిధమైన ఆక్షేపణలున్న యెడల అట్టివారు పై కోర్టులో 22.6.88 తేదిన ఉదయము 10 గం॥ లకు హాజరై ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనియెడల ఏకపక్షముగ తీర్మానించబడును.

వాయిదా: 22.6.88.

సిహెచ్. శ్రీనివాసులురెడ్డి,
వాదితరపు న్యాయవాది -కోవూరు.

నెల్లూరు 4వ అ॥డి॥ ము॥ కోర్టులో

Os 75/88,

Bank of India, Nellore
repesented by its Manager -వాది

Vs

1. శివపూజ వెంకటరామారావు వగైరా -ప్రతివాదులు

To

1. శివపూజ వెంకటరామారావు
S/o వెంకట క్రిష్ణయ్య
28/927, పగిలంవారివీధి
నెల్లూరు. అనువాదికి

నోటీసు.

పై నెంబరు దావాలో మీకుగల ఆక్షేపణను 11-7-88 తేది పగలు 10గం॥లకు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలసినది లేనియెడల మీ పరోక్షంలో తీర్మానించబడును.

-యస్. వి. శర్మ వాదితరపు అడ్వకేటు

శివారెడ్డి పద్యాలు

ఏమి కారణమ్ము

ఏమి కారణమ్ము ఎంచేత కాంగ్రెసు
గబ్బుబట్టిపోయింది చెబ్బుదింది
ఎన్నికల్లో మొన్న చెంగలాడివరమైంది
నిజముచెప్పు లేదు నీకు నువ్వు!

కల్లబొల్లి చెప్పు కమ్యూనిస్టుమగాను,
నిజము దాచిపెట్టు నేను తార
తీయ జవరగాను, తెలుగుదేశముగాను,
శక్తిలేని పట్టు కాంగ్రెసోళ్లే!

తమ్ముకోని తమలో తామే యీర్ష్యఅసూయ
ఎక్కువైయ్యి అడిగి తిక్కలేక
అప్పగించినాడు అంధ్రా సామ్రాజ్యాన్ని
మూటగట్టి నాచమూడుదొరకు!

తెలుగు ప్రజకు ముంచె తెల్విలేటలరాల
పాలికిక్కువాగ పట్టజాల్చి
ఎంటియారు దాంతో ఎక్కారు సింహాస
నమ్ము, ఆయిరాష్ట్రి కుమ్ముడుమ్ము!

మందుబెంద

మందుబెంద అడిగె మారాజగనిపీల
సహజకవిని సన్నుసగమయాను
తెలుగుపాలకుల్లో కలదేరా జోషమ్ము
వచ్చెనందదేరా పాట్లలోటు!

కులభవృష్టి కవిని కురిపించగావచ్చు
మందుబెంద రూపుమాపవచ్చు

కలిగినోడు తాను కంచినిండా గాస్తే
అదుగు ముందుకేస్తే అకపదపవ!

లాయరు

బెత్తెమ్మ! లాయరు! వ
ల్లలను సూతేళ్ళపాటు తెలుగు ప్రజలకో
అల్లారుముద్దుబిడ్డగ
మల్లెమాలతీగ చేపమందారంగా!

చెరకు పోటి

పచ్చబొట్టు చెరకు ప్రసిదెంట్లనిప్పగ్గ
పెద్దపెద్ద రలం పెనుగులాట్లు,
చిన్న పెద్దకైన చేరి చెరకురసమ్మ!
పంచదార విషము పాయిజనాంటి!

జెజవాదా, సామంతుల,
నిజము బయట ప్రతిది సీకుబెలుసుగా,
ధ్వజమెత్తుతాదు నాపై,
నిజము బయటపడితె వసది నిష్టూరమ్మ!

మృత్యుదేవత

తలుపుదట్టుతుంది తాలతాలని నన్ను
మృత్యుదేవతట్టి ముందుకొచ్చి
పోస్టుపోనుజేస్తే పొమ్మంటె పోతుంద
కవిని విడిచిపెట్టి కనికరించి

జలగం

జలగమయ్య సువ్వు తొలగిపోనేవద్దు
వుండు పద్దినాలు వుడిపోయ్యె
దాక ఎన్టియారు, తర్వాతచూస్తాము
ఆలోచిస్తాం, వద్దు అదురుబెదురు!

సింహపురి

(4 వ పేజీ తరువాత)

వుతుందో తెలీదు. రిక్షాలు, కార్లు, లారీలకు ఇది పెద్దతికమకగా, తలనొప్పిగావుంది. రిపేరురోడ్లకు డైవర్షన్‌బోర్డులులేవు. ఏ రోడ్డుకు ఎటువైపు డైవర్షన్ తీసుకోవాలో అర్థంకాదు. ఎటో ఒకవైపుకు మరలించుకునిపోతే అక్కడా రిపేరో, ఇంకేదో అడ్డమో వుంటుంది. లేదా రోడ్డుకుఅడ్డంగా ఇల్లొకటి కట్టివుంటుంది. అక్కడ్నించిమళ్ళి ఇంకోలట్లు తిప్పుకోవాలి. కొత్తవాళ్ళకైతే ఎటువచ్చారో, ఎటుపోవాలో తెలీదు. రిక్షా ఎక్కినవాళ్ళు ఈ రోడ్లన్నీ తిరుక్కుంటూ పోయి గమ్యం చేరుకోవడం గగనమౌతుంది. ఈలోగా రిక్షావాళ్ళతో గొడవ, సాధింపులు; రూపాయో, రెండ్రూపాయలో ఎక్కువ చెల్లించుకోవాలి. షుమారు నెల రోజులుగా ఇదేతంతుగావుంది.

రోడ్లు రిపేరుచెయ్యడం హర్షనీయమే గానీ; సరైనమళ్ళింపుదారి చూపకపోవడం బాగలేదండీ!

బడిపిల్లలకు ఉచిత డాక్టర్ సర్టిఫికెట్లు

పాఠశాలల్లో చేరే విద్యార్థులకు మూలాపేట సి.పి.ఎం. స్కూలు ఎదురుగా వున్న ఉచిత ప్రజాసేవ సహాయ కేంద్రంవారు ఈనెల 28 తేది వరకూ ఉచితంగా డాక్టర్ సర్టిఫికెట్లు ఇప్పిస్తారట.

ధూళిపాళ సుందరాకాండ

సినీనటుడు శ్రీ ధూళిపాళ మొన్న 6తేది నుంచి 10 తేది వరకూ ఊర్లని సాయంత్రాల్లో టౌనుహాలులో సుందరాకాండ పారాయణంచేశారు. బహుజనరంజకంగాజర్గింది కార్యక్రమం. ప్రజలలో ఆధ్యాత్మికచింతనను పెంపొందించడానికి తానీ గానయజ్ఞం చేశానన్నారు ధూళిపాళ.

కళాభారతి అవధానం

కళాభారతియులు మొన్నీమధ్య టౌనుహాలులో త్రూ కళావధానం అనే కొత్తతరహా అవధానం ఏర్పాటుచేశారు. డాక్టర్ ఆకొండి విశ్వనాథం (ఒంగోలు), కుమారి గిరాలక్ష్మి హైద్రాబాద్ ఈ అవధానంలో షుమారు 50 మంది వివిధ భాషలలో అడిగిన ప్రశ్నలు, సమస్యలకు సమయ స్ఫూర్తితో సమాధానా లిచ్చారు. కనుబొమల విన్యాసాలద్వారాఒక అవధాని మరొక అవధానికి ప్రశ్న అందజేస్తే, రెండవ అవధాని ఆ ప్రశ్నకు సమాధానమిచ్చే ప్రక్రియ ఇది చాలా ఉత్సాహభరితంగా వుండింది.

సభను శ్రీ వాకాటి పెంచలరెడ్డి అధ్యక్షించారు. సర్కార్ పేపర్ మిల్స్ జనరల్ మేనేజరు శ్రీ సి. వి. ఎస్. మూర్తి ముఖ్య అతిథ్యం నెరపారు. కళాభారతి కోశాధికారి ఎస్. హనుమంతరావు స్వాగతించగా ఉపాధ్యక్షుడు ఎస్. కృష్ణగోపాల్ వందనాలు చెల్లించారు.

విద్యుత్ బోర్డు ఎంప్లాయీస్ యూనియన్

ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌బోర్డు నెల్లూరు, ప్రకాశంజిల్లాల రీజనల్ ఎంప్లాయీస్ యూనియన్ రీజనల్ ప్రెసిడెంట్‌గా బి. రాఘయ్య, రీజనల్ సెక్రటరీగా యం. డి. నజీర్‌ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా కె. ఆనందరావు, డి. మస్తానయ్య, ఉపాధ్యక్షుడుగా ఆర్. ప్రతాప్‌సింగ్, ఎమ్. కె. హుసేనాసాహెబ్, ట్రెజరర్‌గా కె. వీరరాఘవులు, ఆఫీస్ సెక్రటరీగా ఆర్. సాయిబాబ ఎన్నికైనారు.

గ్రామోదయ పిలుపు

నిరుద్యోగులకు ఎటువంటి హామీలు లేకుండా అప్పులిచ్చే గ్రామోదయ ఈ ఏడాదికూడా నిరుద్యోగులను దరఖాస్తులు పంపుకొమ్మని పిలుస్తున్నది. మెట్రిక్ లేదా పదోక్లాసుపాసై 18-35 ఏండ్లమధ్య వయస్కులు దరఖాస్తులు పెట్టుకోవచ్చునట. అభ్యర్థుల ప్రతిపాదనసుబట్టి 30, 25, 15 వేల లెక్కన బ్యాంకులు అప్పులిస్తాయని, అన్ని వివరాలతో అప్లికేషన్లను జనరల్ మేనేజర్, జిల్లాపరిశ్రమల కేంద్రం, నెల్లూరు కు పంపుకోవచ్చు.

మల్లెల బాబ్జీ

(2 వ పేజీ తరువాత)

ముఖ్యమంత్రి ముందుగానే ప్రేలిక గాయం చేసుకొని వచ్చారట. తాను పొడిస్తే తెగిందికాదట. మూడు లక్షలరూపాయలు సుప్రీంకోర్టు ఇచ్చారట. నేరం ఒప్పుకున్నట్లు వ్రాసివ్వమంటే వ్రాసి విజయరామారావు వద్ద ఇచ్చారట. వెంటనే విడుదల చేయిస్తామని చేయించలేదట. ఉద్యోగం ఇప్పిస్తామని ఇప్పించలేదట, ఈ నిరాశా నిస్పృహలతో తాను ఆత్మహత్య చేసుకొంటున్నట్లు అతను వ్రాశాడు. తల్లిదండ్రులకుకూడా ఒక పుత్తరం వ్రాసిపెట్టారు. అ వ్రాత బాబ్జీదేనని నిపుణులుధ్రువపరచినట్లు అతని మరణంపై విచారణ జరుపుతున్న జస్టిస్ శ్రీరాములు చెప్పారు, ఇప్పటివరకు ఆ లేఖలు ఎందుకు బయటపెట్టలేదంటే, ముఖ్యమంత్రి - చంద్రబాబునాయుడు - విజయరామారావు పేర్లున్నందువల్ల తాను భయపడ్డానని ఎం. ఆర్ ఓ. సాక్ష్యంలో చెప్పారు.

తెలుగుదేశం నాయకులు ప్రకటనలు చేస్తున్నట్లు ఈ లేఖలు కల్పితాలు కానే కాదు; అవి న్యాయమూర్తులకు వ్రాసినవి. కాంగ్రెస్‌వారులు కుట్రచేసి వ్రాయించినవైతే ఇంతకాలం వెలుగుచూడనిరీ ఇప్పుడూ బయటపడివుండవు; అవి బాబ్జీవేనని ఎం. ఆర్. ఓ. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా సాక్ష్యంచెప్పడానికి సాహసించివుండేవాడు కాదు.

హత్యాప్రయత్నం జరిగిందన్నప్పుడు హంతకుణ్ణి క్షమించమని ముఖ్యమంత్రి న్యాయమూర్తిని కోరినప్పుడే ఇదేదో ప్రహసనంగా వుందని అందరూ అనుకోవడం జరిగింది. అది నిజమని ఇప్పుడు రుజువైంది. తన కీర్తిని పెంచుకోవడానికి, ప్రతిష్ఠను ఇనుమడింప జేసుకొనడానికి, వేరెవరి కాపురం కూలదానికి ఏ ఒకరి మోసం చేయడానికైనా, ఏమినాటకం అడడానికైనా, ఎన్ని టోంకులు టోంకడానికైనా, ఎవరి గొంతు కోయడానికైనా వెను దీయని ముఖ్యమంత్రి రామారావు. తన వాక్చాతుర్యంతో ప్రజల కళ్లు కప్పగలిగినంత కాలం తాను ఏ ఆట ఆడినా సాగిపోతుందనే ధీమా గలిగిన వ్యక్తి. రామారావు. అటువంటివల్లనే ఆయన న్యాయస్థానాలను ధిక్కరిస్తారు, అరాజకాన్ని రెచ్చగొడతారు. అటువంటి వ్యక్తి, బాబ్జీ లేఖలకు భయపడు తాడని అనుకోవడం పొరపాటు.

ఎన్ని ఆరోపణలొచ్చినా, అభిశంసలొచ్చినా, తీర్పులొచ్చినా రామారావు పదవి వదులుకోరు. బాబ్జీ కేసులో సమగ్ర న్యాయ విచారణ జరిపించి, ముఖ్యమంత్రి -చంద్రబాబు నాయుడుగార్ల నాటకం నిజమైవుంటే దానికోసంకూడా ఒక నిండు ప్రాణం బలికావడానికి కారకులైనందుకు కూడా తగినచర్య తీసుకొనేట్లు చూడాలి రాష్ట్రానికి ఈ కపట సన్యాసిపీడ ఎంత తొందరగా తొలగితే అంతమేలు!

పంచాంగం

జూన్ నెల తిథులు

18 తేది శనివారం శుక్రమౌఢ్యమిసమాప్తి				
18 శని	చతుర్థి	సా.	5-28	గం.వ
19 ఆది	పంచమి	రా.	7-20	,,
20 సోమ	షష్ఠి	రా.	9-32	,,
21 మంగళ	సప్తమి	రా.	11-31	,,
22 బుధ	అష్టమి	రా.	1-20	,,
23 గురు	నవమి	రా.	2-48	,,
24 శుక్ర	దశమి	రా.	3-30	,,

—స్వయంపాకుల శ్రీనివాసులు ఎం. ఎ.

నెల్లూరీయుడి దర్శకత్వంలో రెండు మంచి చిత్రాలు

నెల్లూరీయుడు ముత్యాల సుబ్బయ్య దర్శకత్వంలో దర్శకుగా రూపుదిద్దుకున్న చిత్రం "మా ఊరి మనిషి". ఇందులో చంద్రమోహన్, సీత, కల్పన, వేలు, చిట్టిబాబు, రాళ్ళపల్లి, ఈశ్వరరావు, నర్రా, మమత, నిర్మల, వెన్నెల, ప్రసిద్ధ స్త్రీ, ...

... నటించారు. అసలు ఈ చిత్రంలో సీత ధరించిన నాయిక పాత్రకు ముందు జీవితను బుక్ చేశారు. ఆమె ఆ చిత్రంలో పెళ్లికావని ఆఖరి క్షణాల్లో చెప్పేసరికి సీతను బుక్ చేశారు. "ఆ నటి కన్నా సీత చాలాబాగా చేసింది. అంతేకాక, మాకు పొదాస్తుగా అన్యాయం చేసిన ఆ నటికి ప్రతీకారముగా ఆ నిర్మాతలు చెప్పుకుంటున్నాం", అన్నాడు ముత్యాల సుబ్బయ్య.

"నవభారతం"

ఇదికూడా ముత్యాల సుబ్బయ్య దర్శకత్వంలో తయారవుతున్న చిత్రం. "మగడు మనిషి" మానవత్వమానవుని జీవితానికి దర్పణంపట్టేచిత్రం "నవభారతం" నిపుణ్ణోగ యువతకు సంబంధించినది. అర్హతలు ఉండి అవకాశాలు లేని నిరుద్యోగులు తమంతట తామే అవకాశాలు సృష్టించుకుని, నవభారత నిర్మాణానికి తమవంతు కర్తవ్యాన్ని నెరవేర్చడం ఈ చిత్రం ఇతివృత్తం. నరేష్, డాక్టర్ రాజశేఖర్, ఐటెల సుధాకర్, రాఘవ, సూత్రప్రసాద్, జీవిత, కల్పన, నిర్మల, చంద్రిక, పి. ఎల్. నారాయణ, నర్రా,

—తరువాయి 11 వ పేజీలో

బాలకృష్ణ జన్మదినం మన గోపాలరెడ్డి ఘనంగా జరిపాడు!

జూన్ 10న బాలకృష్ణ పుట్టిన రోజు. ఎంతో దూరం నుండి వేలాది అభిమానులు జన్మదినంలో విచ్చేశారు. బాలకృష్ణ నటించిన, నటిస్తున్న చిత్రాల పేర్లతో జయజయ ధ్వానాలుచేస్తూ, తమఅభిమానాన్ని వ్యక్తం చేశారు. ఆ రోజే బాలకృష్ణతో ఎస్. గోపాలరెడ్డి కొత్త చిత్రం మొదలైంది. అసంఖ్యాకంగా విచ్చేసిన బాలకృష్ణ అభిమానులకు ఎస్. గోపాలరెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వారికి 9, 10 తేదీలలో కె. ఆర్. విజయ గార్డెన్స్‌లో బసఏర్పాటు చేశారు. దాదాపు పదెనిమిది వేల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు,

భార్గవ ఆర్ట్ ప్రొడక్షన్స్ 10వ చిత్రం మద్రాసు ఎగ్మూరు స్టేడియంలో భారీ ఎత్తున ప్రారంభమైంది. అభిమానులతో అస్టేడియం కిటకిటలాడి పోయింది. తనకు శుభాకాంక్షలంద చేయడానికి విచ్చేసిన వారందరికీ బాలకృష్ణ కృతజ్ఞతలు తెలియ చేశారు. ★


'అశ్వత్థామ'లో శారద, విజయశాంతి

హిందీ తారల బహిష్కరణ

1988 చిత్రాలంటూ ఎక్కువ చిత్రాలలో పాల్గొనే హిందీ హీరో, హీరోయిన్లను సెంట్రల్ సర్క్యూట్ సినీ అసోసియేషన్ బహిష్కరించడానికి నిశ్చయించింది. వారి ఆంక్షలను ఉల్లంఘించినందుకు హీరోలు ధర్మేంద్ర, మిథున్ చక్రవర్తి, జితేంద్ర, వినోద్‌ఖన్నా, రాజ్‌బబ్బర్, శతృఘ్నసిన్హా, అనిల్‌కపూర్, రిషికపూర్, గోవిందా, సంజయ్‌దత్, ఋంకీపాండే, హీరోయిన్లు: డింపుల్, మందాకిని, అనితారాజ్, కిమీకాట్కర్, సిలమ్, జయప్రద, మీనాక్షిశేషాద్రి, మాధురీదీక్షిత్, సోనమ్, ఫరా, అమృతాసింగ్ బాయ్‌కాట్ చేయబడ్డారు. ★

సంసార పక్షంగా ఆహ్లాదకరంగా వుంది - రావుగారిల్లు

నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావుకు "పద్మభూషణ్" అవార్డు బహూకరించిన తర్వాత విడుదలైన చిత్రం, వై. సురేంద్ర నిర్మించి, అన్నపూర్ణా స్టుడియోస్ సమర్పించిన "రావుగారిల్లు" ఎన్నో ఎన్నెన్నో క్లిష్టమైన, కష్టమైన, కళాత్మకమైన, జానపద జ్ఞానపద పాత్రల సజీవరూపం అక్కినేని. అప్పుడూ, ఇప్పుడూ, ఎల్లప్పుడూ బహుజన కీర్తిమంతుడైన అక్కినేని అభినయ కీర్తి కిరీ

చిత్రసమీక్ష
గ్రిద్దలూరు గోపాలరావు

టంలో "పద్మభూషణ్" మరో కలికితురాయి అని మరోసారి నిరూపించిన మరో చిత్రం "రావుగారిల్లు". నిత్యనవసంతుడుగా కనిపించే అక్కినేని ఎదురులేని ఏకైక నటుడు, ఏకైక కథా నాయకుడు.

డ్యూయట్లతో, పాదు స్టెప్ డాన్సులతో విసుగెత్తిపోయినవారికి రావుగారిల్లు సేద తీరుస్తుంది. ఆనందాన్ని ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. సంసార పక్షంగాను, నీతి దాయకంగానువున్న ఈ చిత్రాన్ని కుటుంబ సమేతంగా నిస్సంకోచంగా చూచి వినోదించవచ్చు. విరక్షణలేని ఉద్వేగంలో ఊగిసలాడే యువతరానికి కొంత నిరాశ కలగవచ్చు. రకరకాల చిందులనుండి, సెక్సీ డ్యూయట్లనుంచి, యువతరం ఎంతత్వరగా మర్లి వదులుకుందే అంతమంచి చిత్రాలు వస్తాయి.

రావుగారిల్లు చాలా ఆదర్శవంతమైంది. ఈ ఇంట్లో ఆనందరావు (అక్కినేని) జయ (జయసుధ) అనే భార్యాభర్తలు, మరి ఐదుగురు పిల్లలు వున్నారు. పిల్లల్ని చక్కని క్రమశిక్షణలో వుంచి, వారిలో మంచిని పెంచి, అన్ని విధాలా అగ్రస్థానంలో వుంచాలను కుంటుంది జయ. పనిలోపనిగా ఈ క్రమశిక్షణను భర్తమీద కూడా ప్రయోగిస్తుంది. కాని ఆనందరావు తరహా అదోరకం. పిల్లల్ని క్రమశిక్షణలో పెంచవలసిందేకాని అప్పుడప్పుడూ వారికి కాస్త ఆటవిడుపు కల్పించాలి అంటాడు. భార్యకు కనుమరుగుగా అలాంటి ఆటాపాటా అందిస్తుంటాడు పిల్లలకు. తాను భార్యకు భయపడుతున్నట్టునటిస్తూ, ఆమె ఆశయాలను, ఆచరణలను గౌరవిస్తూ వుంటాడు. ఇలా నవ్వులతో, పువ్వులతో పరిమళిస్తున్న రావుగారింట్లో అనుకోకుండా అవాంతరం జరుగుతుంది. జయ రోడ్డు ప్రమాదంలో మరణిస్తుంది. జయ లేకపోవటంతో రావుగారిల్లు అదుపు తప్పుతుంది. ఆనందరావు భార్యా వియోగంలో పడి త్రాగుడుకు లోబడలాడు. పిల్లలు గాలికి వదలబడలాడు.

ఆనందరావు మిత్రుడైన యస్. పి. (మురళీమోహన్) తనకు తెలిసిన శాంతి (రేవతి) అనే అమ్మాయిని పిల్లలకు టీచరుగా నియమిస్తాడు. శాంతి తన చాకచక్యంతో పిల్లలకు తల్లిగానిల్లిగా రావుగారింట్లో ఆల్లుకుంటుంది. పిల్లల ప్రమేయంతో ఆమె ఆనందరావుకు భార్యగా కూడా అలరారుతుంది. ఈ కథకు లాలా రావు (నూతన ప్రసాద్) అనే సంఘవిద్రోహి ఉపకథ జోడించారు.

ఈ సున్నితమైన కథను దర్శకుడు తరణి ఎంతో సున్నితమైన సన్నివేశాలతో ఇంకా సున్నితమైన వినోదంతో మొదటి నుండి చివరవరకు చిత్రాన్ని తన భావనా శక్తితో లాక్కొచ్చారు. ఇల్లంటే అలా సందడిగా, సంబరంగా వుండాలని చూపించారు. ఈ సంతోష సందర్భాలకు, పెద్దలను పిల్లలను సమయోచితంగా, సక్రమంగా వుపయోగించుకున్నారు.

పిల్లలు నిద్రలేచినప్పటినుంచి స్కూలుకు వెళ్ళేవరకు, స్కూలునుంచి వచ్చినప్పటి నుంచి పడకమీదికి వెళ్లేవరకు, వారుచేసే అల్లరి, ఆ అల్లరి అరికట్టేందుకు తల్లి

—తరువాయి 11 వ పేజీలో

పినాకినీతీరం

(2 వ పేజీ తరువాయి)

కీయాలు శాశ్వతమైనవేనా, పత్రికలు, పేరాఫలు, యువత ఈ దెబ్బతోనైనా అభివృద్ధానికి చేయూతనివ్వాలి" నాయుడు గారి ఈ పిలుపుకు ప్రతిఒక్కరూ స్పందిస్తారు. పూర్తిగా సహకరిస్తారు; ఇంత ఉన్నతమైన సందేశాత్మకమైన వ్యాసం వ్రాసి, కులకైపులోవున్న కొందరినైనా ఆలోచింపచేసినందుకు వెంకయ్యనాయుడుగారిని హృదయపూర్వకంగా అభినందిస్తారు.

కులతత్వానికి ఒకరు నిందితులు ఇంకో కరు అభినందితులేమి కాదు; అందరూ అంతే. అయితే ఈనాడు గుర్తించేసి పీఠలో దించవలసినట్లుగా కులతత్వం మున్నెన్నడూలేదు. ఏకులంవిరాకులంవాడు నుసుంచుకుంటున్నాడు. కులభావం తన్ను మనసులోకూడా మాట్లాడుకోవడం లేదు. గుంటూరులో మొన్న ఒకకులంవాడు పిరిపిశాచం చేశారంటే కులం ఎంతగా పీడిస్తున్నదో బోధపడుతుంది. ఇదంతా నాలుగేళ్ళ ఇటీవలి పరిణామమే; ఈ ప్రతీఘాతుకమే.

వెంకయ్యనాయుడుగారే స్థైర్యం చేసి వున్న ప్రమాదకర పరిస్థితిని మనముందు పెట్టారు. అందరూ అవేదంగా ఆసారం గంగా నిరసించగలగాలి. మనసులో కుల తత్వ విషం పెట్టుకొని మాటలలో తేనెజల్లు కురిపించడం కాదు; ప్రక్షాళన శుద్ధిగా కుల తత్వ నిర్మూలనకు కృషి చేయాలి. మన జిల్లాలో కూడా కులకంపు ముక్కులు మూసు కోవలసినంతగానే వుంది; కాని నాగరికులం వాటల్ల అది వాజూకుగానే వుండి పోతున్నది. అది ఏ రూపంలోనూ ఏ గుణంతోనూ వుండ కూడదు; అసలు ఆ ప్రసక్తే లేకుండా పోవాలి. వెంకయ్యనాయుడుగారు నిర్మొగమోటంగా తన అభిప్రాయాలు వెలిబుచ్చినట్లే, నేనూ నిష్కపటంగా నా అభిప్రాయాన్ని వెలిబుచ్చదలచాను. జిల్లాలో నాయుడుగారికి కులతత్వం విషయంలో చెడ్డపేరుంది. కుల తత్వం ఆయనలోవుంది చెడ్డ పేరు వస్తున్నదో, ఆయనను అభిమానించేవారు ఆరాధించేవారి వల్ల ఆయనపట్ల ప్రజలకు దురభిప్రాయంకలుగుతున్నదో తెలియదు గాని; అపోహ అపవాదులుమాత్రంగాఢం గానేవున్నాయి. కులతత్వాన్ని నిరసించ డంలోఆయనముందుగుండేవారు; గుండెను చీల్చి తనమనసులో ఏమున్నదో చూడ మన్నట్లుగా కులతత్వాన్ని నిశితంగా విమర్శించారు; దాని నిర్మూలనకు అందరి సహకారం ఆకాంక్షించారు. అటువంటి వారవనే జిల్లాలో తన మీద వున్న చెడ్డ పేరును తుడిచి వేసుకోవడంలో కూడా ఆయన చూపాలి; అందులోనూ తానే మొదటి వాడనిపించుకోవాలి. వెంకయ్య నాయుడు నూతనాధ్యాయానికి, వినూత్న చైతన్యానికి ప్రతీక కావాలి!

ఇంత వ్రాసిన తర్వాత నాకు ఒక చిన్న అనుమానం — ఈనాడు వ్యాసం రచయిత మన మువ్వవరపు వెంకయ్య నాయుడుగారే గదా అని!

NVR

ఉత్తరక్రియలు

మా తల్లి

గూడూరు వెంకటసుబ్బమ్మగారు

5-6-88 తేది ఆదివారం స్వర్గస్తురాలైనది.

వారి ఉత్తరక్రియలు

23-6-88 తేది గురువారం ఉదయం

నెల్లూరు ఫత్తేఖాన్ పేటలోని మా స్వగృహము

నందు జరుగును, కావున బంధుమిత్రులు

తెలియగోరుతాము.

సుందరరామరెడ్డి, భాస్కరరామరెడ్డి,
పట్టాభిరామరెడ్డి, సుబ్బారెడ్డి (బుజ్జిరెడ్డి)
పులిం సుగుణమ్మ

కోడళ్ళు : రత్నమ్మ, రమణమ్మ, లక్ష్మమ్మ
అల్లుడు : పులిం దశరథరామిరెడ్డి
మనుమలు, మనుమరాండ్రు.

జిల్లావార్తలు

(6 వ పేజీ తరువాయి)

సిబ్బంది ఎవరిమీదైనాగాని దౌర్జన్యంజరిపితే పోలీస్‌కు రిపోర్టు చేయాలి. పోలీస్ నేరస్తులను పట్టుకొని కేసు పెట్టాలి. అంతే కాని ఎవరో రౌడి కొట్టారని గ్రామానికి శిక్ష విధించడమేమిటి? ఈ విషయం నెల్లూరు డిపో మేనేజరుకుగాని, ప్రాంతీయ మేనేజరుకుగాని తెలుసా? వారికి తెలిసే బస్సు బాయ్‌కాట్ చేసిందా?

చిన్న చెరుకూరు శ్రమదానం

చిన్న చెరుకూరులో ఇటీవల దాదాపు పాతికమంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగయువకులు కలిసి పార్కులో, రోడ్ల కిరువైపులా చెట్లునాటారు. శ్రీసన్నపురెడ్డి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిందీ చెట్లు నాటడం; శ్రీ బొమ్మి సుబ్బారావు చెట్లు సరఫరా చేశారు.

కలిచేడు కబుర్లు

కలిచేడు మైకా కార్మిక సంక్షేమ సంస్థకు అధికారిగా మూడు నెలల క్రితం వచ్చిన శ్రీ బి. నాగరాజా 30 సంవత్సరాలుగా కుంటుపడివున్న అభివృద్ధి కార్యక్రమాలను మూడు నెలల్లోనే పూర్తి చేసి ఈఁవారి చేత శభాష్ అనిపించు కున్నారు. వేసవిలో నీటిసమస్య పరిష్కరించారట; సంస్థకార్మికులకు గృహవసతి, ఆర్థిక సహాయం, కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్పులు, మందులు వంటి చాలా వసతులు ఏర్పాటు చేశారట.

అక్కడ సెంట్రల్ ఆస్పత్రి డాక్టరు కె. అశోక్ కుమార్, ఇంజనీరు శ్రీ రామారావు కూడా ప్రజాహిత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారట. ఆస్పత్రికి ఒక జెనరేటర్ కూడా ఇప్పిస్తే మరింత సౌకర్యంగా వుంటుందని ప్రజలు కోరుతున్నారు.

కొండాయపాళెం శిక్షణా కేంద్రం

కొత్త ఢిల్లీ హస్తకళల కమిషన్ ఆధ్వర్యంలో తివాచీల తయారీకి శిక్షణ ఇచ్చే కేంద్రానికి ముస్మిమధ్య కొండాయ పాళెంలో జాయింటు కలెక్టరు శ్రీ ఎస్. పి. సింగుగారు రిబ్బను కత్తిరించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజరు పి. కృష్ణమూర్తి, బి. సి. డి. సి. ప్రాజెక్టు డైరెక్టరు శ్రీసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఈ కేంద్రంలో శిక్షణ పొందే వారికి నెలకు వంద రూపాయలు, గ్రామీణాభివృద్ధి శాఖవారు ఎంపిక చేసిన వారికి 260 రూపాయలు ఇస్తారు.

కావలి బాలిక ప్రతిభ

కావలి విశ్వోదయ బాలికలహైస్కూలు విద్యార్థిని కుమారి వి.కాంతి పదవతరగతి పరీక్షలలో రాష్ట్రంలో బాలికలలో నాలుగవ ర్యాంకు పొందింది. ఈచిరంజీవి కావలి వైద్యుల జంట డాక్టర్ జోషి, డాక్టర్ విజయ లక్ష్మిలకుమార్తె. కాంతికి 600 లకు 545 మార్కులు వచ్చాయి.విశ్వోదయ పాఠశాల స్వర్ణోత్సవం జరుపుకున్నా, ర్యాంకు రావడం ఇదే ప్రథమం.

ఈ అమ్మాయి తల్లిదండ్రులు డాక్టర్లయినా తానుమాత్రం ఇంజనీరునవుతానంటున్నది. ఈమె హిందీలో రాష్ట్రభాష పాసైందట.

జల్లూరు దేవాలయం

(6 వ పేజీ తరువాయి)

అద్భుతస్వామి ఆలయానికి గోపురం, ముఖమండపం, కళ్యాణ మండపం, గర్భాలయం వంటివన్నీ వున్నాయి. చెన్నకేశవస్వామి ఆలయంలోని మంటపం పమానం పూర్తిగా ధ్వంసమైపోయాయి.

ఈ ఆలయ ప్రాంగణాన్ని పునరుద్ధరింపచేసే బాధ్యతను జల్లూరు గ్రామస్తుడు రాష్ట్రప్రభుత్వ రిటైర్డ్ డిప్యూటీ సెక్రటరీ శ్రీ దరిమడుగు కామయ్య తన భుజాలపై వేసుకున్నారు. ప్రభుత్వంతో ప్రయత్నించి దీన్ని 'ప్రొటెక్టెడ్ మాన్యుమెంట్'గా గుర్తింపచేశారట. అందువల్ల పునర్నిర్మాణానికి ప్రభుత్వ సాయం అందుతుంది. దీనితోపాటు భక్తులుకూడా విరాళాలివ్వాలని కోరుతున్నారాయన. పంపదల్చిన భక్తులు కామయ్యగారి పేరిట, 10-2-289/76 శాంతినగర్, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500 028 పోస్టు చిరునామాకు వ్రాసి వివరాలు పొందవచ్చును.

కావలి డి॥ ము॥ కోర్టులో

E. P. 11/87 - O S. 651/81

ఆంధ్రాబ్యాంకు, కావలి Rep by its Maneger -DHR

Vs

కొండ్రెడ్డి రామిరెడ్డి (Died) -JDR

LRSJD 3) కొండ్రెడ్డి మాలకొండారెడ్డి

4) „ ఓబులమ్మ

వేలం ప్రకటన

యీనెంబరున 1 వ ప్రతివాది చనిపోయినందున వాది వారసులు 3,4 ప్రతివాదులు తాలూకు షెడ్యూలు ఆస్తిని పైకోర్టులో 11.7.88 తేది ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో బహిరంగముగా వేలంవేయబడును. పాడదలచు కొన్నవారు పాడుకోవచ్చును.

షెడ్యూలు

నెల్లూరు డి॥ రి॥ యిలాకా, కావలి స॥ రి॥ లో చేరిన ప్రస్తుతం వింజమూరు స॥ రి॥ లో చేరిన, పెద్దకొండూరు గ్రామం మజరా పేరారెడ్డిపాళెం గ్రామంలో 1,3,4 ప్రతివాదులకు హక్కు అనుభవంగల ఆస్థివివరం :-

1) సర్వేనెం 696/2 పట్టా నెం 1064 ది య 5-68 సెంట్లు లేక 2.298 HC లకు హద్దులు : తూ॥ అవులమంది శేషయ్య భూమి. ది॥ జాగర్లమూడి వెంకటప్పయ్య భూమి ఉ॥ పొలంబోకు ప॥ నర్రావుల అంకిరెడ్డిభూమి

వాది విలువ 5500.00 రు॥లు ఆమీనా విలువ 8530/-

2) సర్వేనెం 696 ది పట్టా నెం 1416 ది య 4-44 సెంట్లు లేక 1.797 HC లకు హద్దులు : తూ॥ అవులమంది శేషయ్యభూమి ది॥ జాగర్లమూడి వెంకటప్పయ్యభూమి ఉ॥ పొలంబోకు ప॥ నర్రావుల అంకిరెడ్డిభూమి

వాది విలువ 4500.00 ఆమీనా విలువ 6660/-.

ఎస్. వి. సుబ్బారెడ్డి
డిహెచ్‌ఆర్ అడ్వొకేటు కావలి,

పి.సి. సర్కార్

(1వ పేజీ తరువాయి)

అమ్మాయిలు స్టేజిపైన ప్రత్యక్షమవుతుంటాడు. [illegible] వస్తుంటాడు. [illegible] అద్భుతాలు చేస్తుంటాడు.

అతి ప్రసిద్ధ ప్రఖ్యాత మెజీషియన్ పి. సి. సర్కార్ జూనియర్ ఇంద్రజాల ప్రదర్శన, నెల్లూరు కస్తూరిబా కళాక్షేత్రంలో మొన్న 10వ తేదీ ఆరంభమైంది. [illegible] కొనసాగుతుంటాయి.

అమ్మాయిని బోనులోకి పంపి మనం చూస్తుండగానే అమ్మాయి బదులు సింహాన్ని సృష్టించడం, గాజుపెట్టెలోకి పోయిన అమ్మాయి మాయమై, ఆస్థానంలో సర్కార్ ప్రత్యక్షం కావడం, అమ్మాయిని ముక్కలుగా కోసి, మళ్ళీ అతికించడం, పేక ముక్కలతో తమాషా, బ్లాక్‌బోర్డుమీద ప్రేక్షకులు వ్రాసిన అక్షరాలు, అంకెలు [illegible] అద్భుతాలెన్నో ఈ ప్రదర్శనలో వున్నాయి.

చెప్పుకోదగిన విషయం ఒకటుంది. మామూలుగా ఇంద్రజాలం చాలామంది చేస్తున్నప్పటికీ, కానీ ప్రదర్శనలో పి. సి. సర్కార్ ఎంతో వ్యయప్రయాసలకోర్చి, స్పెషల్ ఎఫెక్ట్‌లు, లైటింగ్, [illegible] అత్యంత ఖరీదైన [illegible] వాడడం పెద్దవిశేషం. అనితరసాధ్యమైన మహేంద్రజాలం ప్రదర్శిస్తున్న సర్కార్ గారు అభినందనీయులు.

నెల్లూరువంటి చిన్న పట్టణాలలో ఇంత భారీ ప్రదర్శనను ఏర్పాటుచేయడమే ఒక సాహసం. ఎప్పుడూ కాలక్షేపానికి సినిమాలు తప్ప, మరొక మార్గాన్ని ఎరుగని మనకు ఇది ఎంతో అద్భుతమైన అవకాశం. ★

సినిమా

(9వ పేజీ తరువాయి)

సంతోష్ నటిస్తున్నారు. "సగటు మనిషి"కి ఎం. వి. ఎస్. హరనాథరావు రచయిత అయితే, ఆయన తమ్ముడు మధుసూదనరావు "నవభారతం" చిత్రానికి రచయిత.

ఎం. ఎస్. రెడ్డి సమర్పణలో "చూపులు కలిసిన శుభవేళ"

జంధ్యాల దర్శకత్వం వహించే మరో చిత్రానికి కూడా పాత సినిమా పాటపేరు పెట్టారు. కె. రాధాకుమారి నిర్మాతగా ఎం.ఎస్. రెడ్డి సమర్పించే సంతోష్‌పిక్చర్స్ వారి ఈ చిత్రంలో నరేష్, మోహన్, నూతన్‌ప్రసాద్, వేలు, కోట శ్రీనివాసరావు, వీరభద్రరావు, బ్రహ్మానందం, శ్రీలక్ష్మి, సుధ అనే కొత్తనటిని పరిచయం చేస్తారు. నిర్వహణ: కోనేరు రవీంద్రనాథ్, కథ: ఆదివిష్ణు, సంగీతం: రాజన్-నాగేంద్ర, కెమెరా: దివాకర్. రచన, దర్శకత్వం: జంధ్యాల.

నెల్లూరీయుని హిందీ చిత్రం

"అంతిమ తీర్పు" ఆధారంగా డాక్టర్ ఎం. తిరుపతిరెడ్డి హిందీలో నిర్మిస్తున్న "న్యూఢిల్లీ" చిత్రం త్వరితగతిన తయారవుతోంది. జితేంద్ర, సుమలత, త్యాగరాజన్, వికాస్ ఆనంద్, రజామురాద్ ముఖ్యపాత్రలు నటిస్తున్నారు. దర్శకత్వం: జోషి. జూలై విడుదల.

నెల్లూరీయుల చిత్రంలో నాగార్జున, రాధ

"[illegible]" పేరుతో [illegible] నిర్మిస్తున్న చిత్రంలో నాగార్జున సరసన రాధ హీరోయిన్‌గా నటిస్తోంది. [illegible] గొల్లపూడి మారుతీరావు, వేలు వగైరా [illegible] చేస్తుంటారు. కథ: [illegible] వీరేంద్రనాథ్, మాటలు: గణేష్‌పాత్రో. జూలై మొదటి తారీఖునుండి సెప్టెంబర్ రెండవవారం వరకు జరిగే మద్రాసు [illegible] షూటింగ్ పూర్తవుతుంది. దర్శకత్వం: ఎ. కోదండరామిరెడ్డి.

కన్నడంలో తక్కువ బడ్జెట్ చిత్రం

కన్నడ దర్శకుడు నాగాభరణ [illegible] కొత్తవారితో అతి తక్కువ బడ్జెట్‌లో 'ఆస్ఫోట' అనే చిత్రం తీశారు. [illegible] కథావస్తువును సస్పెన్స్‌తో తీయడంవల్ల ఈచిత్రం 12వ వారం దాటి ఇంకా హౌస్‌ఫుల్ కలెక్షన్లతో ప్రదర్శింపబడుతోంది. ఈ చిత్రం తెలుగులో "సంఘటన"గా డబ్ చేయబడుతోంది. ఈ చిత్రాన్ని మన తెలుగు చిత్ర నిర్మాతలు చూసి నేర్చుకోవలసింది ఎంతో వుంది. నేను కూడా అలాగే తక్కువ వ్యయంతో విశిష్టమైన చిత్రాలను నిర్మిస్తానని అన్నారు. ★

చిత్రసమీక్ష

(9వ పేజీ తరువాయి)

పాటించే క్రమశిక్షణ, ఆ క్రమశిక్షణకు నవరజిలిచ్చే తండ్రి తోకదలు ఇవన్నీ చాలా గమ్మత్తుగా వున్నాయి. యన్. పి. ఏర్పాటు చేసిన పార్టీలో భార్య క్రమశిక్షణలో వున్న ఆనందరావు మద్యం సేవించిన విధానం, జయ అరస్సినాం‌లని పట్టరంటాలు వినోదాత్మకంగా వున్నాయి. జయ చనిపోయిన తరువాత అదుపుతప్పిన పిల్లల హృదయాల్లో స్థానం సంపాదించిన శాంతిఅత్మస్థైర్యం అభినందనీయం. ఇలా వేసవిలోని పిల్లతెమ్మెర లావణ్యాలను కనుపరుస్తూ సాగింది చిత్రం.

లాలారావు సంఘ విద్రోహకచర్యలకు సంబంధించిన ఉపకథ అంతగా రాణించలేదు.

నటనలో అక్కినేని తర్వాతి స్థానం జయసుధది. పిల్లల్ని పెంచటంలో కఠినత్వం, భర్తను హద్దుల్లో వుంచేందుకు చిరుకోపం, పడకగదిలో చిలిపి శృంగారం చాలా సహజంగా చూపించి జయసుధ. రేవతి అక్కినేని సరసన నటించటం ఇదే ప్రథమం. బాగా నటించింది. మురళీమోహన్ తన చిన్న పాత్రను సమర్థవంతంగా పోషించారు. నూతనప్రసాద్ తన సహజధోరణిలో కనిపించారు. హాస్యనటుడు బ్రహ్మానందాన్ని సక్రమంగా ఉపయోగించుకోలేదు. అక్కినేని నాగార్జున కొద్దిసేపు ప్రత్యక్షమైనాగా హైలైటుచేశారు. డి. వి. నరసరాజు మాటలు బాగున్నాయి. వేటూరి పాటలూ బాగున్నాయి. చక్రవర్తి సంగీతంలో "మధురమధురమీవేళ" పాట కమ్మగా వినిపించింది. మహీధర్ ఫోటోగ్రఫీ చక్కగా వుంది. ★

చెవి వ్యాధులు

(4వ పేజీ తరువాయి)

సమస్య ఏర్పడవచ్చు. ఎక్కువగా మద్యం సేవించేవారికీ, పొగ త్రాగేవారికి చెవరాలు దెబ్బతినే అవకాశంవుంది. చెవికి సంబంధించిన ఏరకం వ్యాధులువచ్చినా స్వయం చికిత్సకు పూనుకోకుండా అర్హతగల వైద్యుని సంప్రదించి, చికిత్సచేయించుకోవడం ఉత్తమం. ★

చట్టబద్ధమైన హెచ్చరిక

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయుట ఏమనగా వెంకటాచలం మండలములోని కాకుటూరు గ్రామపంచాయతీ పరిధిలోని అనగా కాకుటూరు రెవిన్యూగ్రామంలోని సర్వేనంబర్లలో ఇండ్ల ప్లాట్లు కొనుగోలు చేయువారు ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీ చట్టం 1964 సెక్షన్ 126 (వ) జి. ఓ. యమ్. యస్. 377 పి. ఆర్. 12-10-78 తేది ప్రకారం డైరెక్టర్ ఆఫ్ టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్ మరియు కాకుటూరు గ్రామ పంచాయతీ వారి అమోదము పొందిన, ప్లానులలో చూపబడిన ఇండ్ల ప్లాటునుమాత్రము కొనుగోలు చేయవలెను. పంచాయతీ అమోదము పొందని ఇండ్ల ప్లాటును కొనుగోలు చేసినవారిని, అమ్మినవారిని చట్టరీత్యా ప్రాసిక్యూట్ చేయబడుననియు యిందుమూలముగా తెలియజేయడమైనది.

దబ్బుగుంట రమణయ్య.

In the Court of the Principal Sufordinate Judge Tirupati

S. C. 153/87

[illegible], తిరుపతి .వాది

1) P. సరస్వతి.
2) V. రాజేంద్రనాయుడు-ప్రతివాదులు

ఈ నోటీసు మూలముగా వారి ప్రతివాదులకు తెలియజేయడమేమనగా పై దావాను 21-7-1988 తేదీకి వాయిదావేసి యున్నారు. సదరు తేదీన పై కోర్టులో పగలు 10-30 గం॥ లకు హాజరైనట్లు [illegible] కోర్టువారికి తెలుపుకోవలసినది. లేనిచో మీ పరోక్షము నందు దావాను తీర్మానించబడును.

వాయిదా తేది "21-7-1988"

P. శ్రీనివాసులు
వాది అడ్వకేటు, తిరుపతి.

In the Court of the District Munsif of Vayalpad

O S No 271/86

Smt. Chinnappareddi gari Saraswathamma - Plaintiff

Thalluri Venkata krishna prasad choudary s/o veera swamy naidu Balayagari-palle jayampu 524131 Venkatagiri Mandal, Nellore District - Defendent 2

Notice

Please take notice that the above matter is posted before the district munsif Vayalped on 15-7-88 for your appearence if you fail to appear on 15-7-88 at 10 A.M. in the person or by advocate before the matter will be set ex-party and decree will be passed.

K. Sahadeva Reddy
Advocate

నెల్లూరు మునిసిపాలిటి

ఆర్. సి. నం. 4194/88 ఎఫ్.2 తేది 8-6-88

ఎరువుల వేలము నోటీసు

నెల్లూరు పురపాలకసంఘములో 1987-88 సం॥లో తయారైన ఎరువు మరియు 83-84, 84-85, 85-86, 86-87 సంవత్సరములలో తయారై వేలము వేయబడక మిగిలియున్న ఎరువును తేది 29-6-88న ఉదయం 11 గంటలకు మున్సిపల్ ఆఫీసు ఆవరణలో బహిరంగముగా వేలము వేయబడును. సదరు వేలం పాటలో పాల్గొనదలిచినవారు లాటు 1కి రూ. 100/- ధరావత్తు వేలము జరిగేముందు చెల్లించి వేలము పాటలో పాల్గొనవచ్చును. మిగతా వివరములు మున్సిపల్ ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

ఎస్. ఎ. సత్తార్
కమీషనరు

(మొదటిపేజీ తరువాయి)

[illegible] ప్రదర్శనగా [illegible] ఎన్టీఆర్ [illegible] ఎంతగా [illegible] అర్థమైపోతుంది.

మొత్తంమీద తన శక్తికి ఎదురులేదని అహంకారంతో విర్రవీగుతుండిన ఎన్టీఆర్ కు ఈ రెండు సంఘటనలు ప్రత్యేకంగా [illegible] తెలుగుదేశం ప్రభుత్వ [illegible] ప్రశ్నిస్తున్న యుద్ధం [illegible] ఎదుర్కొనవలసి వస్తున్నది. [illegible]

ఈ పరిస్థితులలో ఎన్టీ రామారావు [illegible] ఆగత్యాన్ని ఏర్పరుచుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

డివిజనల్ మేనేజరువారి కార్యాలయము, నెం. 02/147 (16)/88-డివిజన్ 'బి' నెల్లూరు, తేది. 16-06-1988.

టెండరు నోటీసు

నెల్లూరు డివిజన్‌లో ఈ క్రింద తెలియపర్చిన బస్ స్టేషన్లవద్ద క్యాంటీను (ఫర్నిచరు మరియు షెడ్ లేకుండా) స్టాల్సు నెలకొల్పి నడుపుకొనుటకు ఆయా వ్యాపారములలో అనుభవమున్న వ్యక్తులనుండి సీల్డు టెండర్లను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆహ్వానిస్తోంది.

మొదట విడతగా 3 సంవత్సరముల కాలమునకు లైసెన్సు ఇవ్వబడుతుంది. తదుపరి ఏ విధమైన ఆరోపణలు లేకుండా సక్రమంగా అద్దెలు చెల్లించేవారికి మూడేసి సంవత్సరాల చొప్పున మరొక రెండు పర్యాయములు లైసెన్సు పొడిగించబడే అవకాశం వుంది. అయితే అందుకు పెంచబడిన 6 సం॥లకు ప్రతి సంవత్సరము ఏ.పి.యస్.ఆర్.టి.సి నియమముల ప్రకారం అద్దె పెంచుటకు ఇష్టపడవలెను.

నం	బస్ స్టేషను పేరు	స్టాలు పేరు	వసతి వివరం	ధరావత్తు సొమ్ము రూ.	టెండరు ఫారము దొరుకు కార్యాలయము
1.	కావలి	సైకిల్ స్టాండు	స్థలం	రూ. 500/-	డిపోమేనేజరు కార్యాలయం కావలి
2.	,,	ఐస్‌క్రీం స్టాల్	స్థలం	రూ. 500/-	,, ,,
3.	కోట	సోడా స్టాల్	పక్కా	రూ. 500/-	,, గూడూరు
4.	కోట	టీ స్టాల్	పక్కా	రూ. 500/-	,, ,,
5.	గూడూరు	స్వీట్ స్టాల్	స్థలం	రూ. 500/-	,, ,,
6.	వెంకటగిరి	క్యాంటీన్	స్థలం	రూ. 2,000/-	,, వెంకటగిరి
7.	వెంకటగిరి	ఫ్రూట్ స్టాల్	స్థలం	రూ. 1,000/-	,, ,,

టెండరు ఫారములను ఆయా సంబంధిత డిపో మేనేజర్ల నుండి రూ 5-50 పై చొప్పున చెల్లించి పొందవచ్చును. (ఈ మొత్తం తిరిగి ఇవ్వబడదు) పూర్తిచేసిన టెండర్లు డివిజనల్ మేనేజరు, నెల్లూరు వారికి తేది 28-06-1988 మధ్యాహ్నం 12 గం॥ లోగా చేరునట్లుగా పంపవలెను.

ధరావత్తు సొమ్ము సంబంధిత డిపోమేనేజర్ల ఆఫీసునందు చెల్లించి రసీదు (మనీ రిసీట్) పొంది టెండరు ఫారంతో జతపరచవలెను. అట్లు జతచేయబడని టెండర్లు పరిశీలించబడవు.

టెండర్లు అదేరోజు 28-06-1988 16-00 గంటలకు నెల్లూరు డివిజనల్ మేనేజరువారి కార్యాలయములో తెరువబడును. టెండరుదార్లు లేక వారిచే నియమించబడిన ఏజంట్లు అక్కడ హాజరగుటకు అర్హులు. టెండరుదార్లు ఎవరైనా సదుపాయములు, వసతులు పరిశీలించవలెనంటే ఆయా డిపోమేనేజర్ల కార్యాలయముల పనిదినములలో కలుసుకోవచ్చును.

ఏ కారణం చూపకుండా, ఏ టెండరునైననూ లేదా అన్ని టెండర్లను అంగీకరించు/సంప్రదించుటలు జరుపు/నిరాకరించే లేదా రద్దుపర్చే హక్కును కార్పొరేషను రిజర్వు చేసుకొని ఉన్నది.

పి. వి. డి. జయశంకర్ ప్రసాద్,
డివిజనల్ మేనేజరు, నెల్లూరు డివిజన్.

గమనిక :- షరతులు నిబంధనలు టెండరుఫారముతో సరఫరా చేయబడును.